ఉపాధి కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ

విశాలాంధ్ర-వేపాడ: మండలంలోని జాకేరు పంచాయతీలో గల ఉపాధి హామీ కూలీలకు జాకేరు సర్పంచ్ బుద్ధ చిన్నమ్మలు అప్పలనాయుడుల చేతుల మీదగా ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. జాకేరు సచివాలయం వెల్నెస్ సెంటర్ ఏఎన్ఎం బి.లక్ష్మి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశానుసారం జిల్లా వైద్యశాఖ అధికారి సూచనల మేరకు ప్రతి గ్రామంలో ఉపాధి హామీ పనిచేస్తున్న కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందించమని చెప్పారన్నారు. ఉపాధి హామీ పనికి వెళ్లే కూలీలు ఎండలో పనిచేసే శరీరంలో వేడిమిని తట్టుకునేందుకు ఈ ఓఆర్ఎస్ ప్యాకెట్లు, ఉపయోగపడతాయన్నారు. కావున ఉపాధి కూలికి వెళ్లే ప్రతి వ్యక్తి ఈ ఓఆర్ఎస్ ప్యాకెట్లను గ్లాసుడు నీటిలో కలుపుకొని త్రాగినట్లయితే మంచి ఉపయోగమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎం ఎల్ హెచ్ పి యస్. గమ్య, ఆశా వర్కర్ బొమ్మ గౌరీ, గ్రామ పెద్దలు కర్రి నరసింహమూర్తి, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

ప్రభుత్వ చెరువులోనే సిసి రోడ్డు నిర్మాణం

నిర్ధారించిన రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు... విశాలాంధ్ర వార్తకు స్పందన

విశాలాంధ్ర-వేపాడ : మండలంలోని వావిలపాడు రెవిన్యూలో ప్రభుత్వ చెరువులో సిసి రోడ్డు నిర్మాణం పంచాయతీ నిధులు దుర్వినియోగం చోద్యం చూస్తున్న ఇరిగేషన్ శాఖ రెవెన్యూ అధికారులు పట్టించుకోని పంచాయతీ కార్యదర్శి అనే శీర్షిక విశాలాంధ్ర దినపత్రికలో వచ్చిన వార్తకు స్పందించిన రెవెన్యూ అధికారులు ఇరిగేషన్ శాఖ అధికారులు గురువారం రోడ్డు నిర్మాణం చేపట్టిన ప్రదేశానికి వెళ్లి పరిశీలించగా సర్వే నెంబరు 164 ప్రభుత్వ చేరువు కృష్ణరాజ చెరువులో సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టినట్టు నిర్ధారించారు. ఈ మేరకు జిల్లా అధికారులకు ఇరిగేషన్ అధికారులకు రిపోర్ట్ తయారుచేసి నివేదిక అందించడం జరుగుతుందని మండల రెవిన్యూ ఇన్స్పెక్టర్ రామలక్ష్మి తెలిపారు. అలాగే ఇరిగేషన్ శాఖ జే.ఈ హనుమంతరావు కూడా పరిశీలనలో ఉండగా చెరువులో నిర్మాణాలు చేపట్టడం తప్పు పట్టారు. ఏది ఏమైనా ప్రభుత్వ చేరువులో సిసి రోడ్డు నిర్మాణం చేపట్టడంపై స్వచ్ఛమైన నివేదిక తయారుచేసి ప్రభుత్వ చెరువులో నిర్మాణం చేపట్టిన సిసి రోడ్డుకు ఎటువంటి నిధులను దుర్వినియోగం కాకుండా, ప్రభుత్వ చెరువులు అక్రమ నిర్మాణాలు చేపట్టకుండా ప్రభుత్వ చెరువులను కాపాడాల్సిన బాధ్యత రెవిన్యూ అధికారులదే. ఈ పరిశీలనలో విఆర్ఓ అప్పారావు, సచివాలయం సర్వేయర్ నవీన్, ఇంజనీరింగ్ అసిస్టెంట్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

న్యాయమైన సమస్యలు పరిష్కరించాలి : కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ నిరసన

విశాలాంధ్ర-డెంకాడ : తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వైద్య శాఖలో పనిచేస్తున్న కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ (ఎం.ఎల్.ఎచ్.పి)లు డెంకాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ముందు గురువారం మధ్యాహ్నం నిరసన వ్యక్తం చేశారు. 6 ఏళ్ళు సర్వీస్ పూర్తి చేసిన వారిని రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. 23 శాతం రెమ్యూనరేషన్ పెంచాలని డిమాండ్ చేశారు. ఇన్సెంటివ్ మొత్తాలను చెల్లించాలని కోరారు. పి.ఎఫ్. సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ భద్రత కల్పించాలని ప్లకార్డ్సను పట్టుకొని ఎం.ఎల్.ఎచ్.పి.లు నినాదాలు చేశారు. ఎంఎల్.ఎచ్.పి. సంఘ ప్రతినిధులు అలేఖ్య, పావని, లోకేశ్వరి. సౌజన్య అరుణ, ఇందిర పాల్గొన్నారు. ఎం.ఎల్.ఎచ్.పి.ల డిమాండ్స్ న్యాయపరమేనని వీటిని ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఏ.పి.ఎన్.జి. భోగాపురం తాలూకా అధ్యక్షులు కోరారు. ఎం.ఎల్.ఎచ్.పి.ల సమస్యలపై ఏ.పి.ఎన్.జి.ఓ. సంఘం మద్దతు ఉంటుందని అన్నారు.

ఎన్‌రోల్‌మెంట్ డ్రైవ్‌కు వెళుతుండగా రోడ్డు ప్రమాదం

- నలుగురు ఉపాధ్యాయులకు తీవ్ర గాయాలు... - అట్టాడ వెళ్ళే రహదారిలో సంఘటన

విశాలాంధ్ర-జామి : ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రభుత్వ పాఠశాలలో ప్రస్తుతం ఎన్‌రోల్‌మెంట్ డ్రైవ్ జరుగుతోంది. అందులో భాగంగా మండలంలోని కుమరాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు నలుగురు సమీపంలోని అట్టాడ గ్రామానికి కారులో వెళుతూ రోడ్డు ప్రమాదానికి గురయ్యారు. వివరాల్లోకి వెళితే పాఠశాలకు చెందిన ఈశ్వరరావు, రమణ గుండాల శ్రీనివాస్, నేతాజీ మాస్టార్లు గురువారం ఉదయం కారులో అట్టాడ బయలుదేరారు. కారు రైల్వే ట్రాక్ దాటిన అనంతరం మలుపు వద్ద అదుపు తప్పడంతో సమీపంలోని పొలాల గట్టువద్ద నున్న తాటిచెట్టును ఢీకొట్టింది. ఈసమయంలో బెలూన్స్ ఓపెన్ కావడంతో ముందున డ్రైవింగ్ చేస్తున్న రమణ మాష్టారుకు, ఈశ్వరరావుకు పెద్ద ప్రమాదం తప్పింది. వెనుక సీటులో కూర్చున్న గుండాల శ్రీనివాసరావుకు దంతాల చాలా వరకు దెబ్బతిన్నాయి. ఇక నేతాజీ మాష్టారుకు కాలు విరిగినట్లుగా తెలుస్తోంది. ఈసంఘటనా సమాచారం తెలుసుకున్న వెంటనే తోటి ఉపాధ్యాయులు, స్థానికులు వెంటనే వెళ్ళి వారికి సపర్యలు చేసి క్షతగాత్రులను జిల్లా కేంద్రంలోని పలు ఆసుపత్రులకు తరలించారు. ప్రస్తుతం ఉపాధ్యాయులు చికిత్స పొందుతున్నారు. ఉపాధ్యాయుల ప్రమాదం వార్త తెలియగానే మండల విద్యాశాఖ అధికారులు, తోటి ఉపాధ్యాయులు వారిని పరామర్శించేందుకు వచ్చి వారి కుటుంబాలను ఓదార్చారు.

మహిళా ఆత్మహత్య

విశాలాంధ్ర-భోగాపురం : మండలంలోని రావాడ పంచాయతీ గొల్లపేట గ్రామంలో ఇప్పిలి అంకయ్యమ్మ (45) అనే వివాహిత భర్త పెడుతున్న చిత్రహింసలను భరించలేక ఆత్మహత్యకు పాల్పడింది. ఈ విషాదకరమైన సంఘటనకు సంబంధించి పోలీసులు, మృతురాలి కుటుంబ సభ్యులు అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని రాజాపులోవకు చెందిన ఇప్పిలి రమణ సొంత మేనత్త కూతురైన అంకయ్యమ్మను 22 ఏళ్ల కిందట వివాహం చేసుకున్నాడు. వీరికి ఒక బాబు, పాప ఉన్నారు, రమణ ఎనిమిదేళ్ల కిందట నుంచి గొల్లపేటలో నివాసం ఉంటున్నాడు. భర్త రమణ తరచు వేధింపులకు గురిచేస్తుండడంతో గ్రామ పెద్దలతో పాటు పోలీస్ స్టేషన్లో కూడా గతంలో పంచాయతీలు జరిగాయి. కానీ రమణ లో ఎటువంటి మార్పు రాలేదు. ఉన్న కొద్దిపాటి భూమిని అమ్మేస్తానంటూ భర్త అనడంతో కూతురు ఉందని దాని పెళ్లి కోసం దాచుకున్న భూమినిన అమ్మేందుకు వీలు లేదని పట్టు పట్టింది. ఆ భూమి పత్రాల కోసం వేధింపులకు గురి చేయడంతో ఆమె గురువారం ఎవరూ లేని సమయంలో ఫ్యాన్ కు ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. ఇది చూసిన భర్తతో పాటు కుటుంబ సభ్యులు తలుపులు తెరిచి మృతదేహానికి క్రిందకు దించేసరికి అప్పటికే మృతి చెందింది. భయంతో వీరంతా స్థానిక పోలీస్ స్టేషన్కు వెళ్లి లొంగిపోయారు. ఈ సమాచారం అందుకున్న ఎస్సై లు పాపారావు, సూర్య కుమారి సంఘటన స్థలాన్ని పరిశీలించారు. జిల్లా కేంద్రం నుంచి క్లూస్ టీమ్ ను తెప్పించి ఆధారాలు సేకరించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

విజయనగరం క్రీడాకారుల విజయం

రాష్ట్రస్థాయిలో బంగారు పతకాలు

విశాలాంధ్ర-విజయనగరం ఫోర్ట్ : విజయనగరం పట్టణానికి చెందిన పవర్ లిఫ్టింగ్ క్రీడాకారులు కోడి రామమూర్తి వ్యాయమశాలలో శిక్షణ పొంది, కృష్ణా జిల్లా గుడివాడలో జరిగిన ఆంధ్రప్రదేశ్ పవర్‌లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్ లో విశేష ప్రదర్శన ఇచ్చారు.

విజేతలు : 1) ఎస్. జీరా సిద్ధిక్వి: పవర్‌లిఫ్టింగ్‌లో మొదటి బహుమతి, రాష్ట్ర బలమైన మహిళగా గుర్తింపు పొందుతూ 2 బంగారు పతకాలు విజయం సాధించారు. 2) జె.ఉదయ్‌కృష్ణ: పవర్‌లిఫ్టింగ్‌లో రెండవ బహుమతి. 3) మహమ్మద్ ఆరిఫ్: పవర్‌లిఫ్టింగ్‌లో రెండవ బహుమతి. ఈవిజేతలు శాసనసభ్యులు పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతిరాజుని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వారు భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి విజయనగరానికి గర్వకారణంగా నిలవాలని అభినందనలు తెలియజేశారు. విజయనగరం యువతలో క్రీడలపై ఆసక్తిని పెంపొందించడంలో ఇది ఒక స్ఫూర్తిదాయక ఘట్టం అని అన్నారు.

రోడ్డు విస్తరణ పనులకు ఆటంకం కలిగించవద్దు

విశాలాంధ్ర-రామభద్రపురం : 26వ నెంబరు జాతీయ రహదారి విస్తరణలో భాగంగా రోడ్డు పనులకు ఆటంకం కలిగించవద్దని బొబ్బిలి రెవెన్యూ డివిజనల్ అధికారి మోహనరావు తెలిపారు. గురువారము తారాపురం గ్రామంలో రోడ్డు విస్తరణలో కోల్పోతున్న బాధితుల ఇల్లును ఆయన నేషనల్ హైవే డిప్యూటీ ఇంజనీర్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడారు. నెల రోజులలో గ్రామంలో రోడ్డు విస్తరణ పనులు ప్రారంభించడానికి సన్న హాలు చేస్తున్నామని అన్నారు. ఇల్లు కోల్పోతున్న బాధితులకు ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. అలాగే బాధితులు తమకు న్యాయం చేసే వరకు పనులు చేపట్టవద్దని ఆయనను కోరారు. రోడ్డు విస్తరణలో భాగంగా ఇల్లు కోల్పోతున్న బాధితులందరికీ ప్రభుత్వం తరఫున ఇల్లు స్థలాలు ఇప్పించి ప్రభుత్వమే నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు . లేదంటే పనులు జరగకుండా అడ్డుకోవడం జరుగుతుందని అన్నారు. అలాగే డబ్బులు కూడా తమకు త క్కువ గానేఎస్టిమేషన్లో వేసారని ఆవేదన వ్యక్తం చేశారు. మరోసారి అధికారులు పునరాలోచించి ఈ వి 150 బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలని కోరారు. ఈయన వెంట నేషనల్ హైవే జూనియర్ ఇంజనీరు సురేష్, మూకాంబిక కన్స్ట్రక్షన్ కంపెనీకి చెందిన ఇంజనీరు మధు, పలువురు ఇల్లు కోల్పోతున్న బాధితులు, గ్రామ రెవెన్యూ అధికారి రాధా పాల్గొన్నారు,

రోటరీ శ్మశానం వచ్చాక... పురపాలక శ్మశాన వాటికను గాలికొదిలేస్తారా..?

- శ్మశానం అభివృద్ధికి కేటాయించిన నిధులు ఎంత..?
- నేటి వరకు పెట్టిన ఖర్చు ఎంత..?
- శ్వేతపత్రం విడుదల చేయాలి
- సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బుగత అశోక్ డిమాండ్

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : రోటరీ క్లబ్ సంస్థ శ్మశాన వాటిక నిర్మాణం చేసిన తరువాత పురపాలక శ్మశాన వాటికను అభివృద్ధి చేయకుండా గాలికొదిలేస్తారా అని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బుగత అశోక్ ప్రశ్నించారు. గురువారం స్థానిక వైఎస్సార్ నగర్ కాలనీకి వెళ్ళే దారిలో ఉన్న నగరపాలక శ్మశాన వాటికను పూర్తి స్థాయిలో మౌలిక సదుపాయాలతో అభివృద్ధి చేయాలని, ఎలక్ట్రికల్ బర్నింగ్ యంత్రాన్ని ఏర్పాటు చేయాలని, కుమ్మరి వీధి జంక్షన్ నుంచి వైయస్సార్ నగర్ కాలనీకి వెళ్ళే రోడ్డు నిర్మాణం చేయాలని, విద్యుత్తు లైట్లు ఏర్పాటు చేయాలని, రైల్వే ఖానా క్రింద వర్షపు నీరు నిలబడకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) విజయనగరం నియోజకవర్గ సమితి ఆధ్వర్యంలో స్థానిక పురపాలక శ్మశాన వాటిక ముందు నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

ఈ సందర్భంగా బుగత అశోక్ మీడియాలో మాట్లాడుతూ విజయనగరం మున్సిపాలిటీగా ఏర్పడి నాటి నుంచి మున్సిపల్ కార్పొరేషన్ అయిన వరకు ఎన్నో పాలకవర్గాలు మారుతున్నాయి మున్సిపల్ అధికారులు మారుతున్న కానీ శ్మశాన వాటిక అభివృద్ధి కోసం, వైయస్సార్ నగర్ కాలనీకి వెళ్ళే రోడ్డు నిర్మాణం కోసం నిధులు కేటాయింపులు జరుగుతున్నాయి కానీ ఆరంభ శూరత్వంలా పనులు ప్రారంభం చేయడం మధ్యలో అభివృద్ధి పనులు ఆపేయడం జరుగుతూనే ఉన్నది అని విమర్శించారు. విజయనగరంలో పాలకవర్గాలు రాజకీయాలు చేస్తూ ఒక పార్టీ పాలకవర్గం మొదలు పెట్టి మధ్యలో వదిలేసిన పనులు మరొక పార్టీ పాలకవర్గం ముట్టుకోరు మళ్ళీ వాళ్ళు కొత్త కాంట్రాక్టర్లుకి టెండర్లు పిలుచుకునే నీచమైన ఆనవాయితీ దశాబ్దాల కాలంగా విజయనగరానికే దాపురించింది అని అశోక్ దుయ్యబట్టారు. ఈ మధ్యలో కేటాయించిన నిధులు మాయమైపోతున్నాయని విమర్శించారు. అందుకే విజయనగరం మున్సిపల్ కార్పొరేషన్ అయిన తరువాత కూడా పూర్తి స్థాయిలో అభివృద్ధికి నోచుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. వైయస్సార్ నగర్ కాలనీకి వెళ్ళే దారిలో ఉన్న శ్మశాన వాటికను అభివృద్ధి చేయకపోవడం వలన లోపల చెట్లు, తుప్పలు విపరీతంగా పెరిగిపోయాయి అని అన్నారు. శ్మశాన చుట్టూ ఉన్న స్థలం కూడా దురాక్రమణకు గురవుతుందని తెలిపారు. మృతదేహాలను పూడ్చుదానికి వచ్చేవారు వారం రోజుల క్రితం పూడ్చిన చోటే మళ్ళీ గుంతలు త్రవ్వడం వలన కుళ్లిపోయిన కళేబరాలు, ఎముకల ఎముకల గూళ్ళు బయటపడటంతో ప్రజలు భయా%శీ%దోళనకు గురవుతున్నారని తెలిపారు. అందులో ఎలక్ట్రికల్ బర్నింగ్ యంత్రాన్ని ఏర్పాటు చేయడానికి నిధులు కేటాయింపులు జరిగిన నిర్మాణం పనులు చేపట్టి మధ్యలో ఆపేయడం వలన ఇంతవరకు నిర్మించిన నిర్మణాలు మరల శిథిలావస్థకు చేరుకున్నాయి అని తెలిపారు. పక్కనే ఉన్న రోటరీ క్లబ్ సంస్థ శ్మశాన వాటికలో భారీ ఖర్చుతో కూడుకున్న దహన సంస్కారాలు చేయడానికి ఆర్థిక స్తోమత లేని పేద, మధ్యతరగతి వర్గాల ప్రజలు పురపాలక శ్మశాన వాటికలో దహన సంస్కారాలు చేయాలనుకున్న ఇందులో పరిసరాలు చాల దారుణంగా ఉండటం వలన ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) స్థానిక సమస్యల పై సమర భేరి అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది ఈ నేపథ్యంలో పురపాలక నిధులతో శ్మశాన వాటికను అవసరమైన అన్ని రకాల మౌలిక వసతులతో అభివృద్ధి చేయాలని, ఎలక్ట్రికల్ బర్నింగ్ యంత్రాన్ని ఏర్పాటు చేయాలని, వైయస్సార్ నగర్ కాలనీకి వెళ్ళే రోడ్డు నిర్మాణం చేయాలని, విద్యుత్తు లైట్లు ఏర్పాటు చేయాలనీ, రైల్వే ఖానా క్రింద వర్షపు నీరు నిలబడకుండా చర్యలు తీసుకోవాలనీ డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ సమస్యల పరిష్కారం కోసం రాబోయే మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో ప్రధాన ఎజెండాగా పెట్టి చర్చించి పరిష్కారం కోసం తీర్మాణం చేయాలని డిమాండ్ బుగత అశోక్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కస్పా శాఖ కార్యదర్శి ఎస్.రంగరాజు, ఆర్టిసి రిటైర్డ్ ఎంప్లాయిస్ యూనియన్ శాఖ కార్యదర్శి ఏ. రాములు, లంకపట్నం శాఖా నాయకులు పొడుగు రామకృష్ణ, మార్చ్ నగర్ శాఖ సహాయ కార్యదర్శి బూర వాసు, బల్లివీధి శాఖ కార్యదర్శి పొందూరు అప్పలరాజు మరియు స్థానిక ప్రజలు తదితరులు హాజరయ్యారు.

కమిషనర్‌గా తారకనాథ్ బాధ్యతల స్వీకరణ

విశాలాంధ్ర-నెల్లిమర్ల : నెల్లిమర్ల నగర పంచాయతీ కమిషనర్‌గా తారకనాథ్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. అమలాపురం మున్సిపాలిటీలో రెవెన్యూ అధికారిగా పనిచేసిన ఆయన బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఇప్పటివరకు ఇక్కడ కమిషనర్‌గా అదనపు బాధ్యతలు నిర్వహించిన అప్పలరాజుకు ఇంతకుముందే విజయ నగరం కార్పొరేషన్ అసిస్టెంట్ కమిషనర్‌గా బదిలీ అయిన విషయం తెలిసిందే. విధుల్లో చేరిన తారకనాథ్‌ను అప్పలరాజు, సిబ్బంది అభినందించారు.

సమస్యల పరిష్కారానికే ప్రజాదర్బార్ : ఎమ్మెల్యే కోళ్ల

విశాలాంధ్ర-లక్కవరపుకోట: ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నట్లు ఎస్.కోట ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని నియోజకవర్గం పార్టీ క్యాంపు కార్యాల యంలో నియోజకవర్గంలోని ఐదు మండలాల ప్రజా ఫిర్యాదులు కార్యక్రమము నిర్వహించిన సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ప్రజా దర్బార్ ఫిర్యాదులు స్వీకరిస్తున్నామని అందులో రెవెన్యూ, గృహ నిర్మాణం, పింఛన్లు, రోడ్లు, సైడ్ కాలువలు వంటి సమస్యలు తమ దృష్టికి వచ్చాయని వెంటనే సంబంధిత శాఖ అధికారులకు దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తానని తెలిపారు. అధికారులు సమస్యలు పరిష్కారం చేసే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

తరచూ రైల్వే గేట్ మరమ్మతులతో ప్రయాణికులు బెంబేలు?



విశాలాంధ్ర-గజపతినగరం : గజపతినగరం మెంటాడ రోడ్డులోని గల రైల్వే గేటు ఈమధ్య మరమ్మత్తులకు గురికావడంతో ప్రజలు ప్రయాణికులు చాలా ఇబ్బంది పడుతున్నారు. గురువారం మధ్యాహ్నం రైల్వే గేటు వేసి ఉండగా రైల్వే గేటును ఆటో చోదకుడుఢీకొనగా మరమ్మతుకు గురి కావడంతో చాలాసేపు ప్రయాణికులు రద్దీ ఏర్పడింది. అనంతరం రైల్వే గేటు వెంటనే ట్రైన్ వస్తున్న కారణంగా తాత్కాలికంగా చెరువైపులా గేటును వేసి ప్రయాణికులకు ఆపవలసి వచ్చింది. అనంతరం ట్రైన్ వెళ్లిన వెంటనే వాటిని సరిచేసి ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా చేశారు. కానీ దీనికి శాశ్వత పరిష్కారం ఎప్పుడు జరుగుతుందో వేచి చూద్దాం.

అన్ని నియోజకవర్గాల్లో ఎంఎస్ఎంఈ పార్కులు : కలెక్టర్

విశాలాంధ్ర -విజయనగరం: జిల్లాలోని ఏడు నియోజకవర్గాల్లో ఎంఎస్ఎంఈ పార్కులను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకున్నామని జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చెప్పారు. విజయనగరం నియోజకవర్గంలో కొండకరకాంలో 12 ఎకరాల్లో, నెల్లిమర్ల నియోజకవర్గం డెంకాడ మండలం మోదవలసలో 19.8 ఎకరాల్లో, గజపతినగరం నియోజకవర్గం బొండపల్లి మండలం కొండకిండాంలో 57 ఎకరాల్లో, రాజాం నియోజకవర్గం రేగిడి ఆమదాలవలస మండలం సంకిలిలో 20 ఎకరాల్లో, బొబ్బిలి నియోజకవర్గం రామభద్రాపురం మండలం కొట్టక్కిలోని 100 ఎకరాల్లో, చీపురుపల్లి నియోజకవర్గం గరివిడి మండలం కుమరాంలోని 10 ఎకరాల్లో, ఎస్.కోట నియోజకవర్గం కొత్తవలస మండలం బలిఘట్టంలోని 57 ఎకరాల్లో ఎంఎస్ఎంఈ పార్కులను ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. విజయవాడ ఏపి సచివాలయంలోని సిఎస్ సమావేశ మందిరం నుంచి వివిధ జిల్లాల కలెక్టర్లు, ఎస్పిలతో, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ గురువారం ఉదయం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో ఉచిత ఇసుక సరఫరా, సోలార్ ప్రాజెక్టులకు భూసేకరణ, సమ్మర్ స్టోరేజి ట్యాంకుల ఫిల్లింగ్ యాక్షన్ ప్లాన్, త్రాగునీటి సరఫరా, సానుకూల ప్రజా అవగాహన, ఎంఎస్ఎంఈ సర్వే, నియోజకవర్గాల్లో ఎంఎస్ఎంఈ పార్కుల ఏర్పాటు, స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర తదితర అంశాలపై రాష్ట్రస్థాయి ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా నుంచి కలెక్టర్ అంబేద్కర్, జెసి ఎస్.సేతు మాధవన్, వివిధ శాఖల జిల్లా అధికారులు కలెక్టర్ ఛాంబర్ నుంచి పాల్గొన్నారు.

డివిజనల్ స్థాయిలో ప్రతి 3 నెలలకు విజిలెన్సు అండ్ మానిటరింగ్ సమావేశం నిర్వహించాలి

ఎస్.సి., ఎస్.టి అట్రాసిటి చట్టంపై అవగాహన కలిగించాలి
కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్

విశాలాంధ్ర-విజయనగరం : షెడ్యూల్ కులాలు, షెడ్యూల్ తెగల దాడుల పై నిర్వహించే విజిలెన్సు అండ్ మానిటరింగ్ కమిటీ సమేవేశం ప్రతి రెవిన్యూ డివిజన్‌లో ప్రతి 3 నెలలకు ఒక సారి తప్పనిసరిగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్ తెలిపారు. సమావేశం నిర్వహించిన అనంతరం సమేవేశపు మినిట్స్ ను జిల్లా కలెక్టర్ కు పంపాలని, అక్కడి సమావేశంలోని అంశాలపై జిల్లా స్థాయి విజిలెన్సు అండ్ మోనిటరింగ్ కమిటీ సమావేశం లో చర్చించడం జరుగుతుందని తెలిపారు. గురువారం కలెక్టరేట్ ఆడిటోరియం లో జిల్లా స్థాయి విగిలేన్సు అండ్ మోనిటరింగ్ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి నెల 30న అన్ని మండలాల్లో ఎస్.హెచ్.ఓ., తహసిల్దార్ ఆధ్వర్యంలో సివిల్ రైట్స్ డే జరపాలని, ఆ మీటింగ్ మినిట్స్‌ను పంపాలని సూచించారు. డి.వి.ఎం.సి సభ్యులు బసవ సూర్యనారాయణ మాట్లాడుతూ ఎస్.సి. కాలనీలలో కొన్నిచోట్ల స్మశానాలు లేవని, మారి కొన్ని చోట్ల ఆక్రమించ బడ్డాయని కలెక్టర్ దృష్టికి తెచ్చారు. కలెక్టర్ స్పందిస్తూ ముగ్గురు ఆర్.డి.ఓ లు అన్ని ఎస్.సి కాలనీలలో తనిఖీ చేసి స్మశానాలు ఎక్కడెక్కడ లేవో, ఎక్కడెక్కడ ఆక్రమించ బడ్డాయో పరిశీలించి నివేదిక పంపాలన్నారు. ఉపాధి హామీ నిధులతో స్మశానాలు, వాటికీ రోడ్ల నిర్మాణానికి 10 లక్షలు చొప్పున మంజూరు చేయడం జరుగుతోందని కలెక్టర్ తెలిపారు. మరో సభ్యులు చిట్టి బాబు మాట్లాడుతూ బాధితులకు పరిహారం చెల్లింపు ఆలస్యం అవుతోందని తెలుపగా నిధుల కోసం డి.ఓ లేఖ రాయడం జరిగిందని, నిధులు రాగానే చెల్లించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. కొన్ని చోట్ల 2 గ్లాస్ ల విధానం ఇంకనూ అమలవుతోందని తెలుపగా చట్టంపై, చట్టంలో నున్న శిక్షలపై సభ్యులు, పోలీస్ శాఖ వారు అవగాహన కలిగించాలని కలెక్టర్ తెలిపారు. సభ్యులు మజ్జి గణపతి, ఎం.రాము ఎస్.సి. కాలనీలలో పారిశుధ్యం అధ్వాన్నంగా ఉందని, , చట్టం పై అవగాహన కలిగించాలని కలెక్టర్ ను కోరారు. సమావేశంలో సభ్యులు లేవనెత్తిన అంశాలన్నిటికీ వచ్చే సమావేశం నాటికి పరిష్కారం లభించాలని, ఏక్షన్ టేకెన్‌పై సభ్యులంతా సంతృప్తి చెందేలా చూడాలని సంబంధిత అధికారులు చర్యల పై దృష్టి పెట్టాలని ఆదేశించారు. ఈ ఏడాది మొదటి త్రైమాసికంలో ఎస్.సి., ఎస్.టి దాడులపై 23 కేసులు నమోదయ్యాయని, అందులో 21 కేసులు ఇన్వెస్టిగేషన్‌లో ఉన్నాయని తెలిపారు. 60 రోజుల లోపల 17 కేసు లు ఇన్వెస్టిగేషన్ పూర్తయ్యాయని తెలిపారు. ట్రయల్ లో ఉన్న కేసులను త్వరగా పరిష్కారం అయ్యేలా చూడాలని పిపికు తెలిపారు. పరిహారం చెల్లింపు లో 28 కేసులలో 35 మంది కి గానూ 31 లక్షల 75 వేల రూపాయలను ఈ క్వార్టర్ లో చెల్లించడం జరిగిందన్నారు. శాసన మండలి సభ్యులు ఇందుకూరి రఘురాజు మాట్లాడుతూ ఎస్.సి., ఎస్.టీల జీవన భ్రుతుల ను దెబ్బతీసే అంశాలను కూడా దాడులుగానే భావించాలని తెలిపారు. ఎస్.సి., ఎస్.టి లకు చెందిన ఎం.పి.టి.సి, జెడ్.పి.టి లను కూడా ఈ సమావేశానికి ఆహ్వానించాలని, వారి వద్దకు ఎక్కువ సమస్యలు వస్తాయని, వాటిని పరిష్కరించడానికి ఈ వేదిక వీలుగా ఉంటుందని అభిప్రాయం వ్యక్తం చేసారు. ఈ సమావేశంలో డి.ఆర్.ఓ శ్రీనివాస మూర్తి, ఏ.ఎస్.పి సౌమ్య లత, సోషల్ వెల్ఫేర్ డి డి రామనందం డి.ఎస్.పి లు, ఆర్.డి.ఓ లు, జిల్లా అధికారులు, ఆఫీషియల్ సభ్యులైన ట్రాన్స్కో ఎస్.ఈ లక్ష్మణ రావు, ఎపిజిఎల్ఐ ఏ.డి. హైమవతి తదితరులు పాల్గొన్నారు.

జిందాల్ పరిశ్రమ నిర్వహణపై కార్మికుల్లో ఆందోళన

- స్పష్టత ఇచ్చేవరకూ పనులుచేయమంటూ తేల్చిచెప్పిన కార్మికులు
- ముడిసరుకులు రానందున కార్మికుల్లో అనుమానాలు
- పరిశ్రమను కొనసాగించి ఉపాధి కల్పించండి : కార్మిక సంఘాల అభ్యర్ధన

విశాలాంధ్ర-కొత్తవలస : ఉపాధి కల్పించాల్సిన పరిశ్రమలు కార్మికుల్ని ఉసూరుమనిపిస్తున్నాయి. ఏళ్ల తరబడి కార్మికుల శ్రమను దోచుకున్న పరిశ్రమలు నేడు వెన్ను చూపిస్తున్నాయి. విజయనగరం జిల్లా కొత్తవలస మండలంలోని అప్పన్నపాలెం వద్దగల జిందాల్ కర్మాగార యాజమాన్యం తీరు 3అడుగుల ముందుకు, 6అడుగుల వెనక్కు అన్న చందాన మారింది. గతేడాది మే నెలలో పరిశ్రమ ఉత్పత్తికి గానూ ముడిసరుకులు లభ్యం కాకపోవడం, రవాణా వంటి ఇబ్బందుల కారణమంటూ సెప్టెంబరు వరకూ పరిశ్రమను మూసేసారు. అప్పట్లో కార్మికులు పరిశ్రమ బయట టెంట్లు వేసి వంట వార్పులతో నిరసన తెలిపారు. సుదీర్ఘ చర్చల అనంతరం ఎట్టకేలకు పరిశ్రమను 2024సెప్టెంబర్లో తెరిచారు. అప్పటినుంచి పరిశ్రమ కొనసాగుతున్నటంతో కార్మికులు కాస్త ఊరటచెందారు. ప్రస్తుతం పరిశ్రమ నిర్వహణకు అవసరమైన ముడిసరుకులు మరో 5రోజుల వరకూ ఉండటాన్ని గమనించిన కార్మికుల్లో ఆందోళన మొదలైంది. దీంతో రెండురోజులుగా పరిశ్రమలో సుమారు 250మంది కాంట్రాక్ట్ కార్మికులు పనులు నిలిపేసి ఆందోళన బాట పట్టారు. దీంతో గురువారం సిఐటియు జిల్లా నాయకులు తమ్మినేని సూర్యనారాయణ, గాడి అప్పారావు, వైఎస్సాఆర్టియు జిల్లా అధ్యక్షులు సింగంపల్లి గణేష్, టిఎన్టియుసి నాయకులు సలాది భీమయ్య అద్వర్యంలో కార్మికులు పరిశ్రమ హెచ్ఆర్ డిజిఎం గోపాలకృష్ణతో చర్చలు జరిపారు. ముడిసరుకులు, ఉత్పత్తిని పరిశీలిస్తే యాజమాన్యం పరిశ్రమను కొనసాగిస్తారా... లేక మూసేస్తారా.. అన్న సందేహాలు కార్మికుల్ని కలిచివేస్తున్నాయని, ఇందుకు యాజమాన్యం కచ్చితమైన స్పష్టత ఇవ్వాలని... అంతవరకూ కార్మికులెవరూ పనులకు హాజరుకారని తేల్చిచెప్పారు. ఎన్ని అవాంతరాలు వచ్చినా 30ఏళ్లుగా కార్మికులు పరిశ్రమ అభివృద్ధికి పనిచేశారనే అంశాన్ని యాజమాన్యం గుర్తించి పరిశ్రమను కొనసాగించాలని, కార్మికులందరికీ ఉపాధి కల్పించి ఆదుకోవాలని అభ్యర్ధించారు. డిజీఎం గోపాలకృష్ణ స్పందిస్తూ పరిశ్రమ నష్టాల్లో నడుస్తోందని, పరిస్థితిని యాజమాన్యం దృష్టికి తీసుకెళ్తానని, అంతవరకూ కార్మికులు పనుల్లోకి వెళ్లాలని కోరారు. యాజమాన్యం బరోసా కల్పిస్తే తప్ప ఇందుకు కార్మికులు ససేమీరా అంటూ నిరసన కొనసాగించారు.

లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన వీఆర్వో శ్రీనివాసరావు

విశాలాంధ్ర-డెంకాడ : డెంకాడ మండలం బొడ్డవలస పంచాయతీ విఆర్ఓగా పనిచేస్తున్న బి.శ్రీనివాసరావు గురువారం ఏసీబీ అధికారులకు లంచం తీసుకుంటుండగా పట్టుబడ్డాడు బొడ్డవలస గ్రామానికి చెందిన రైతు వద్ద నుంచి డబ్బులు డిమాండ్ చేయడంతో ఆ రైతు ఏసీబీ అధికారులను ఆశ్రయించారు రైతు ఇచ్చిన ఫిర్యాదు మేరకు గురువారం నీ తాటి చెరువు వద్ద రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకొని డెంకాడ ఎస్ తాసిల్దార్ కార్యాలయానికి తీసుకొన వచ్చారు ఈ కార్యక్రమంలో ఎస్‌సిడిఎస్‌పి రమణ బివిఎస్ఎస్ మూర్తి సిఐ మహేంద్రరావు ఎస్‌ఐ వాసు నారాయణ సిబ్బంది అరెస్టు చేసి విశాఖ ఏసీబీ కోర్టుకు హాజరు పరుస్తామని తెలిపారు.

అగ్ని ప్రమాదాలపై మాక్ డ్రిల్ రూపంలో ఫైర్ సిబ్బంది అవగాహన

విశాలాంధ్ర-రాజాం : అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా స్థానిక ప్రభాకర్ స్కూల్లో అగ్ని ప్రమాదాల నివారణపై గురువారం నాడు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రాజాం ఎస్ఎఫ్ఓ. టీఎస్ఎస్ జనార్దన్ రావు ప్రమాదాల జరిగే సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు, ప్రమాదంలో చిక్కుకున్న వారిని రక్షించేందుకు అప్రమత్తంగా వ్యవహరించాలని, మాక్ డ్రిల్ రూపంలో వివరించారు. ఈ కార్యక్రమంలో స్కూలు ఉపాధ్యాయులు, విద్యార్థిని,విద్యార్థులు, ఫైర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సిటియులో జాతి నిర్మాణం, మహిళా సాధికారతలో డాక్టర్ అంబేద్కర్ పాత్ర అనే అంశంపై సెమినార్

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీలోని సోషల్ వర్క్ విభాగం ఈరోజు "జాతి నిర్మాణం మరియు మహిళా సాధికారతలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ పాత్ర" అనే అంశంపై ఒక రోజు జాతీయ సెమినార్‌ను నిర్వహించింది. ఈ కార్యక్రమం తొలుత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి, భారత రాజ్యాంగ ప్రవేశికను చదవడంతో ప్రారంభమైంది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ కేంద్ర మంత్రి, ప్రఖ్యాత విద్యావేత్త ప్రొఫెసర్ సంజయ్ పాశ్వాన్ భారత రాజ్యాంగ నిర్మాణంలో డాక్టర్ అంబేద్కర్ యొక్క పాత్రను మరియు సామాజిక న్యాయం, సమానత్వం మరియు ప్రజాస్వామ్య విలువల కోసం ఆయన అవిశ్రాంత వాదనను ప్రముఖంగా ప్రస్తావించారు. అణచివేత మరియు సాధికారత సమస్యలను పరిష్కరించడంలో అంబేద్కర్ దార్శనికత దేశానికి ఎలా మార్గనిర్దేశం చేస్తుంద చెప్పారు.ఈ కార్యక్రమానికి మాజీ పార్లమెంటు సభ్యులు ప్రొఫెసర్ ఐ.జి. సనాది ప్రత్యేక అతిథిగా హాజరయ్యారు. ఆయన ప్రసంగిస్తూ, మహిళా హక్కులపై డాక్టర్ అంబేద్కర్ యొక్క ఆలోచనలను, ముఖ్యంగా వివాహం, వారసత్వం మరియు ఆస్తి విషయాలలో మహిళలకు చట్టపరమైన సమానత్వాన్ని స్థాపించడానికి ప్రయత్నించిన హిందూ కోడ్ బిల్లుకు ఆయన చేసిన కృషిని వివరించారు. గౌరవ అతిథి ప్రొఫెసర్ ప్రమాణ్ని జయదేవ్, సమకాలీన సామాజిక పనిలో అంబేద్కర్ తత్వశాస్త్రం యొక్క ప్రాముఖ్యతను మరియు సమ్మిళిత విధాన రూపకల్పనపై ఆయన ప్రభావాన్ని తెలిపారు. సమాజంలోని అట్టడుగు వర్గాలకు, ముఖ్యంగా మహిళలు మరియు దళితులకు సాధికారత కల్పించడంలో అంబేద్కర్ ఆలోచనల ఔచిత్యాన్ని కూడా ఆమె చెప్పారు. ఈ కార్యక్రమానికి ఉపకులపతి ప్రొఫెసర్ టి.వి. కట్టిమణి అధ్యక్ష ప్రసంగంలో మాట్లాడుతూ ఇలాంటి సమాజాహితమైన టాపిక్ పై సెమినార్ నిర్వహించినందుకు సోషల్ వర్క్ విభాగం చేసిన కృషిని ప్రశంసించారు. డాక్టర్ అంబేద్కర్ జీవితం నుండి ప్రేరణ పొంది, సమానమైన మరియు అభివృద్ధి పదంలో దూసుకుపోయే సమాజాన్ని నిర్మించడానికి కృషి చేయాలని విద్యార్థులు మరియు అధ్యాపకులకు ఆయన పిలుపునిచ్చారు. ఈ సెమినార్‌ను డాక్టర్ నగేష్ ఎం నిర్వహించగా ప్రొఫెసర్ జె.ఎం. మిశ్రా, ప్రొఫెసర్ ఎం.శరత్చంద్రబాబు, డా. ఎల్.వి.అప్పసాబా, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులందరూ పాల్గొన్నారు.

పిల్లలకు అనారోగ్యకరమైన ఆహారం ఇవ్వకూడదు

విశాలాంధ్ర-విజయనగరం కంటోన్మెంట్ : పోషణ్ పక్వాడ కార్యక్రమంలో భాగంగా విజయనగరం ఐసిడిఎస్ 5వ సెక్టార్ పరిధిలో ఉన్న బొత్స పేట ఒకటవ అంగన్వాడి కేంద్రంలో గురువారం నాడు సూపర్వైజర్ అనురాధ మాట్లాడుతూ చెడు ఆహార (జంక్ ఫుడ్) పదార్థాలు పిల్లలకు పెట్టడం వలన అనారోగ్యానికి గురవుతారని తల్లులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణీ దశ నుండి బాలింత దశ, పిల్లలకు రెండు సంవత్సరాలు నిండే వరకు వెయ్యి రోజుల సంరక్షణ చేయాలని ఈ దశలో గర్భిణీగా ఉన్నప్పుడు,బాలింతగా ఉన్నప్పుడు అనారోగ్యకరమైన ఆహారాన్ని పదార్థాలు తీసుకోకూడదని, పిల్లలకు కూడా అనారోగ్యకరమైన ఆహార నివ్వకూడదని దానివల్ల పిల్లల్లో ఊబకాయం వస్తుంది అన్నారు. పిల్లలు ఆరోగ్యం క్షీణించడమే కాకుండా పిల్లల్లో ఎదుగుదల ఉండదన్నారు. సెనగ ఉండలు,నువ్వుల ఉండలు పండ్లు ఇవ్వాలని తెలిపారు. అటువంటప్పుడే పిల్లల్లో ఎదుగుదల ఉండడమే కాకుండా ఆరోగ్యకరంగా ఉంటారన్నారు.అంతే కాకుండా ఊబకాయాన్ని కూడా నివారించవచ్చు అన్నారు. మంచి పౌష్టికాహారం తీసుకోవడం వలన ఎత్తుకు తగిన బరువు వయసుకు తగిన బరువు ఉంటారు అన్ని అన్నారు. శ్యామ్ మ్యామ్ పిల్లలను ఎన్ ఆర్ సి కి తప్పనిసరిగా పంపించవలెనని తల్లులకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బొత్స పేట అంగన్వాడీ కార్యకర్త లక్ష్మీ తల్లులు పాల్గొన్నారు.

దుక్కి యంత్రాల పంపిణీ

విశాలాంధ్ర-గజపతినగరం : మండలంలోని కొనిస, కొత్త బగ్గాం గ్రామాల్లో గురువారం వ్యవసాయ యాంత్రీకరణ పథకం ద్వారా అందించిన దుక్కి యంత్రాలను ఆగ్రోస్ విజయనగరం జిల్లా ప్రబంధకలు చంద్రశేఖర్ బాబు గజపతినగరం వ్యవసాయ సహాయ సంచాలకులు కే మహా రాజన్, మండల వ్యవసాయ అధికారి సిహెచ్ ధనలక్ష్మి లు ఆన్లైన్ పద్ధతి ద్వారా రైతులకు అందించు విధానం ను గమనించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టెక్నికల్ వ్యవసాయ అధికారి లోకేష్, గ్రామ వ్యవసాయ సహాయకులు సౌజన్య, భార్గవి, మరియు రైతులు ఆగ్రోస్ సిబ్బంది పాల్గొన్నారు

కొత్త బగ్గాంలో పోషణ పక్వాడ కార్యక్రమం

విశాలాంధ్ర-గజపతినగరం : మండలంలోని కొత్త బగ్గాం గ్రామంలో ఐ సి డి ఎస్ పిఓ జి నాగమణి ఆధ్వర్యంలో అంగన్వాడీ కేంద్రంలో పోషణ పక్వాడ కార్యక్రమం గురువారం నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న పోషకాహారాన్ని గర్భిణీలు, బాలింతలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అలాగే గర్భిణీలకు సీమంతాలు జరిపించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ శ్యామలత, మహిళా పోలీస్, అంగన్వాడీ కార్యకర్త మరియు సహాయకులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయ పద్ధతులపై అవగాహన

విశాలాంధ్ర-గజపతినగరం : మండలంలోని పిడి శీల యూనిట్ కాలం రాజుపేట గ్రామంలో పీఎండిఎస్ పై అవగాహన కల్పించడం కోసం గ్రామ సర్పంచ్ జీ ఈశ్వరరావు అధ్యక్షతన గురువారం గ్రామసభ జరిగింది. అనంతరం ఇందులో భాగంగా పిఎండిఎస్ యొక్క ఉపయోగాలను రైతులకు వివరించడం జరిగింది. పకృతి వ్యవసాయ పద్ధతులను ఉపయోగించి పంటలు పండిస్తున్న ఇద్దరు రైతులను గ్రామ సర్పంచ్ సన్మానించడం అయింది. నువ్వు పంటలో పీ ఎం డి ఎస్ కిట్లను పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో ఏపీ సి.ఎన్.ఎఫ్ సిబ్బంది గ్రామ పెద్దలు, వి ఏ ఏ తదితరులు పాల్గొన్నారు

ఉపాధి హామీని నిర్వీర్యం చేస్తున్న కూటమి ప్రభుత్వం : జడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు

విశాలాంధ్ర-చీపురుపల్లి : కూటమి ప్రభుత్వం రాష్ట్రములో అధికారం చేపట్టిన తర్వాత జాతీయ ఉపాధి హామీ పథకాన్ని కూటమి ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందని విజయనగరం జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) అన్నారు. గురువారం నాడు చీపురుపల్లి మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన సర్వసభ్య సమావేశమునకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా శాఖల వారీగా అధికారులను ప్రశ్నిస్తూ ఉపాధి హామీ అధికారులను కూడా పనితీరును అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామాలు వారిగా వలసలను నివారిస్తూ ప్రతి ఒక్కరికి పనిని కల్పించి ఉపాధిని అందజేయాలన్న లక్ష్యంతో ఏర్పాటుచేసిన జాతీయ ఉపాధి హామీ పథకం చట్టానికి కూటమి ప్రభుత్వం తూట్లు పొడుస్తుంది అన్నారు. సకాలంలో పనులు కల్పించలేక, బిల్లులు చెల్లించకపోవడంతో పాటు శ్రమకు తగ్గ వేతనం లభించకపోవడంతో వేతనదారులంతా వలస బాట పడుతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంలో 100 రోజుల పని కల్పనతో పాటు ప్రతికూలీకి గిట్టుబాటు డబ్బులు లభించే వాని ప్రస్తుత ప్రభుత్వంలో 307 రూపాయలు కూలీ కల్పిస్తామంటూ ప్రకటన చేస్తున్నప్పటికీ ఏ ఒక్కరికి 100 లేదా 150 రూపాయలకు మించి రోజు కూలి డబ్బులు అందడం లేదని ఆయన అన్నారు.చాలీచాలని కూలి డబ్బులతో గ్రామాలలో పేదలు ఏవిధంగా బతుకుతారని ఈ సందర్భంగా ఆయన ప్రశ్నించారు. కూలీలకు కనీస వేతనం కల్పించడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందన్నారు. గతంలో రాజకీయాల గతీతంగా ప్రతి ఒక్కరికి పని కల్పించే విధానాన్ని కొనసాగించామన్నారు. గత పాలనలో ఉపాధి హామీ పథకం లక్ష్యం ఎక్కడ దెబ్బతినలేదని వలసల నివారణ జరిగిందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ప్రస్తుత కూటమి పాలనలో ఉపాధి పథకంలో కూడా గ్రామాల వారీగా రాజకీయాలు చేస్తూ మేట్లను తొలగించడం సబబు కాదన్నారు. గతంలో 100మందికి ఒక మేటు పనిచేస్తున్నప్పటికీ ప్రస్తుతానికి 50మందికి ఒక మేట్ నియమించ దానికి అవకాశం ఉన్నందున పాత మేట్లను ఎందుకు తొలగిస్తున్నారని ఆయన ఉపాధి అధికారులను ప్రశ్నించారు. కొత్తవారిని నియమించుకోండి పాతవారిని తొలగించడానికి మీ వద్ద ఏమైనా ఆదేశాలు ఉన్నాయని ఉపాధి హామీ అధికారులను ఆయన ప్రశ్నించారు. వలసలను నివారిస్తూ గ్రామాల వారీగా పెండింగ్ పనులను ఉపాధి పథకం ద్వారా పూర్తి చేయాలని ఈ సందర్భంగా ఆయన అధికారులకు సూచించారు. అదే విధముగా వేసవి దృశ్య గ్రామాల వారీగా త్రాగునీటి సమస్యలు లేకుండా సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని జడ్పీ చైర్మన్ ఆదేశించారు. గొల్లల ములగాం గ్రామానికి సంబంధించి నూతనంగా ఏర్పాటు చేయవలసిన కొళాయి కనెక్షన్ తో పాటు కెల్లపాలెంలో గల త్రాగునీటి సమస్యను కూడా అధికారులు పర్యవేక్షించి పరిశీలించాలన్నారు. త్రాగునీటి వసతులకు సంబంధించి ప్రభుత్వ ఆస్తులు పైన ఏ ఒక్కరైనా నిర్వీర్యం చేస్తే క్రిమినల్ చర్యలు తీసుకునే విధంగా అధికారులు చూడాలన్నారు. అదేవిధంగా గ్రామాల వారీగా త్రాగునీటి ఎద్దడి నివారణతో పాటు మూగజీవాలకు అవసరమైన నీటి తొట్టెలను కూడా నిర్మాణం చేయాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. చీపురుపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి సంబంధించి పనిచేస్తున్న సిబ్బంది ప్రజాప్రతినిధులకు కనీస గౌరవం ఇవ్వడం లేదంటూ కొంతమంది సర్పంచులు సమావేశంలో ఫిర్యాదు చేయడంతో జడ్పీ చైర్మన్ స్పందిస్తూ ప్రజాప్రతినిధులు సంప్రదించే సమయంలో సంబంధిత వైద్య సిబ్బంది అధికారులు వారికి ప్రాధాన్యత నివ్వాలని సూచించారు. ప్రతి చిన్న కేసును కూడా రిఫరల్ పేరుతో తరలించడం సరికాదని ఆయన సూచించారు. ఇదిలా ఉండగా చీపురుపల్లి మండలం, కర్లాం గ్రామంలో త్వరలో జరగనున్న గ్రామ దేవత పండగకు సంబంధించి విద్యుత్ ఆర్డబ్ల్యూఎస్ సంబంధిత శాఖల అధికారులు పండగ ఏర్పాట్లకు సహకరించాలని జడ్పీ చైర్మన్ ప్రత్యేకించి సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఇప్పిలి వెంకట నరసమ్మ మాట్లాడుతూ విద్యుత్ శాఖలో చెల్లిస్తున్న బిల్లులు సక్రమంగా రావడం లేదంటూ దీనిపైన అధికారులు దృష్టి సారించాలంటూ ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి వలి రెడ్డి శిరీష, మండల ఉపాధ్యక్షురాలు కరిమజ్జి వెంకట మ్మ, డి ఎల్ డి వో హేమ్ సుందర్రావు, ఎమ్మార్వో ఎస్ రాజారావు, ఎంపీడీవో సురేష్, తదితరులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదాలపై విద్యార్థులకు అవగాహన

విశాలాంధ్ర-బాడంగి : అగ్ని ప్రమాదాల నివారణపై విద్యార్థులకు పూర్తి అవగాహన కలిగి ఉండాలని అగ్నిమాపక అధికారి రామ సూర్యారావు అన్నారు. స్థానిక బాడంగి జడ్పీ పాఠశాలలో ఏప్రియల్ 14 నుండి 20 వరకు అగ్ని మాపక వారోత్సవాలలో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తుల స్పందన మరియు అగ్నిమాపక సేవల శాఖ బాడంగి మరియు శ్రీ రేణు ఇండేన్ గ్యాస్ ఏజెన్సీ రామభద్రపురం వారు సంయుక్తంగా పాఠశాల విద్యార్థులకు గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫైర్ సేఫ్టీ డ్రిల్‌ను స్టేషన్‌ఫైర్ ఆఫీసర్, రామ సూర్యారావు, లీడింగ్ ఫైర్ మాన్ త్రినాథరావు మాట్లాడుతూ నీటిలో ప్రమాదాలు నివారణ, ఫ్యాక్టరీ, గృహాలు, వ్యాపార సముదాయాలు, గోదాములలలో అగ్ని ప్రమాదాలు జరగటానికి కారణాలు వాటిని ఎలా నివారించాలో ప్రాక్టికల్‌గా వివరించారు. శ్రీరేణు ఇండేన్ గ్యాస్ ఏజెన్సీ ఓనర్ శాంతికుమారి ఇల్లు, వంటగదిలో గ్యాస్ ప్రమాదాల నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలను ప్రయోగ పూర్వకంగా చూపించారు. ఈకార్యక్రమంలో హెచ్ఎం సత్యన్నారాయణ ఫైర్ సిబ్బంది శ్రీను, సునీల్, రవి, రమణ, ఇండేన్ గ్యాస్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

విప్లవమూర్తి కె.జి మూర్తి అలియాస్(శివసాగర్) 13వ వర్ధంతి

విశాలాంధ్ర-రాజాం : బహుజన సమాజ్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విప్లవ మూర్తి కేజీ సత్య మూర్తి 13వ వర్ధంతి కార్యక్రమంలో సత్యమూర్తి చిత్రపటానికి నివాళులర్పించి, ముఖ్య అతిథిగా విచ్చేసిన సామాజిక న్యాయ పోరాట సమితి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు కల్లేపల్లి రాంగోపాల్ మాట్లాడుతూ కృష్ణా జిల్లాలో పుట్టి ,బడుగు బలహీన వర్గాల కోసం అహర్నిశలు శ్రమిస్తూ తన జీవితాన్ని అంకితం చేసిన కే.జీ సత్యమూర్తి కి నివాళులు అర్పించడం, నా అదృష్టమని అన్నారు, అయన అంబేద్కర్ సూర్యుడు, అనే పుస్తకాన్ని కూడా వ్రాశారు అని, పీపుల్స్ వార్ పార్టీ స్థాపించి, అనేక కార్యమాలను చేశారని అన్నారు, ఇది కుల, వర్గ సమాజం అని, కుల నిర్మూలన జరగాలని, పీపుల్స్ వార్ పార్టీ మావోయిస్టు పార్టీగా మారడానికి ప్రధాన కారణం నేపాల్‌లో ఉన్న మావోయిస్టులు, చైనాలో ఉన్న మావోయిస్టులు ప్రధాన కారణం అని అన్నారు, ఈ కార్యక్రమంలో రాజాం బీఎస్పీ నియోజకవర్గం ఇంచార్జ్ బొత్స బుద్దుడు మాష్టారు, దళిత ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు సాకేటి నాగరాజు, రిటైర్డ్ ఎమ్మార్వో దెబారికి రామప్పుడు, దళిత నాయుకులు గురుబిల్లి రవికుమార్, ఏపిఓ గునాపు తవిటయ్య, తేగల మోహన్, గొండేల శివ, రాయి శంకరరావు తదితరులు పాల్గొన్నారు.

విచారణకు పిలిచి వాయిదా వేయడంపై రైతుల అసహనం

- చిన్నిపాలెం భూముల వ్యవహారంలో రెవెన్యూ తీరుపై రైతుల ఆగ్రహం

- సాగు రికార్డు హక్కులు కల్పించేవరకూ పోరాటం

విశాలాంధ్ర-కొత్తవలస : కొత్తవలస మండలంలోని చిన్నిపాలెం రెవెన్యూ పరిధిలోగల 11గ్రామాల రైతులకు చెందిన సుమారు 1100ఎకరాల భూముల వ్యవహారంపై సుదీర్ఘంగా కొనసాగుతున్న రైతుల పోరాటంలో భాగంగా ఎట్టకేలకు గురువారం విచారణ చేపట్టేన్దుకుగానూ రెవెన్యూ అధికారులు రైతులకు నోటీసులు జారీచేసారు. దీంతో నోటీసులు అందుకున్న రైతులు ఆశగా తహసీల్దార్ కార్యాలయానికి హాజరయ్యారు. విచారణ చేపట్టాల్సిన కొత్తవలస తహసీల్దార్ బి.నీలకంటరావు అత్యవసర సమావేశం ఉండటంతో విజయనగరం వెళ్ళారని, ప్రస్తుతం వాయిదా వేస్తూ మరోమారు విచారణకు తేదీ ఖరారు చేస్తామని డిప్యూటీ తహసీల్దార్ హరికుమార్ రైతులకు చెప్పడంతో అసహనంతో వెనుదిరిగారు. విచారణకు పిలిచి వాయిదా వేయడంపై రెవెన్యూ అధికారుల తీరును రైతులు తప్పుబడుతూ ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం చిన్నిపాలెం గ్రామ రెవెన్యూ భూముల సంరక్షణ రైతు సంక్షేమ సమితి నాయకులు సింగంపల్లి గణేష్, తమడపు అప్పారావు, మొయ్య దేముడుబాబు, షేక్ సయ్యద్, సిమ్మ కన్నారావు, గాడి అప్పారావు, బాదిరెడ్డి రమణ తదితరులు మీడియాతో మాట్లాడారు. చిన్నిపాలెం రెవిన్యూ పరిధిలో 11గ్రామాలకు చెందిన 300మంది రైతులు సుమారు 100 సంవత్సరాలుగా సాగులో ఉన్నప్పటికీ సర్వే నంబరు 1 నుంచి 174వరకూ రికార్డులు తారుమారుచేసి కొత్తవలస ఇన్ఫ్రా వెంచర్స్ మరియు నమిత రియల్ ఎస్టేట్స్ ప్రయివేటు లిమిటెడ్ పేరుతో తప్పుడు డాక్యుమెంట్లను సృష్టించారని ఆరోపించారు. పూర్వం నుంచి ఉన్న రైత్వారీ పట్టాలున్న రైతులు, ఇనాందారుల నుంచి రైతులు కొనుగోలు చేసిన క్రయచీటీలు, రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లు, సాగు అడంగల్, శిస్తు రసీదులను పరిగణలోకి తీసుకుని అర్హత కలిగిన ప్రతీఒక్క రైతు పేరుమీద సాగు నమోదుచేసి, రికార్డ్ హక్కులు కల్పించాలని కోరారు. అలాగే గ్రీన్ ఫీల్డ్ హైవే అభివృద్ధిలో భూములు కోల్పోయిన ప్రతీ రైతుకు నష్టపరిహారం ఇప్పించాలన్నారు. చిన్నిపాలెం రెవెన్యూలో ఏళ్ల తరబడి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారులు తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేసారు. సమస్యలు పరిష్కారించేవరకూ పోరాటం కొనసాగుతుందని ఈ సందర్భంగా వారు స్పష్టం చేశారు.

పిల్లలకు ఆకలి నిర్ధారణ పరీక్షపై అవగాహన

విశాలాంధ్ర-విజయనగరం కంటోన్మెంట్ : పోషన్ పక్వాడా కార్యక్రమంలో భాగంగా గురువారం వేణుగోపాలపురం అంగన్వాడీ కేంద్రంలో అండర్వేటు, శ్యామ్ మ్యామ్‌లో ఉన్న పిల్లలకు ఆకలి నిర్ధారణ పరీక్షపై సిడిపిఓ ప్రసన్న సూపర్వైజర్ మేరీ వనిత ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సిడిపిఓ ప్రసన్న బరువు తక్కువగా ఉన్న పిల్లలకి ఏ విధమైన ఆహారాన్ని ఇవ్వాలని ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలని విషయంపై తల్లులకు వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఏడు నుంచి మూడు సంవత్సరాలు పిల్లల సంరక్షణ, నవచేతన కార్యక్రమాల పై అవగాహన కల్పించడం జరిగింది. గర్భిణీ దశ నుండి బాలింత దశ, పిల్లల రెండు సంవత్సరాలు వచ్చేవరకు జరిగే వెయ్యి రోజులు సంరక్షణ, సున్నా నుంచి మూడు సంవత్సరాలు వరకు పిల్లలకు సంరక్షణ, నవ చేతన అనే కార్యక్రమం గురించి వివరించడం జరిగింది.మంచి ఆహారం,జీవన విధానం గురించి తెలియజేశారు. అదేవిధంగా ఏడవ నెల నుంచి బిడ్డ తీసుకోవాల్సిన అదనపు ఆహారాన్ని గురించి ఆరు నెలలు నిండిన బాలింత గృహాన్ని సందర్శించి అనుబంధ పోషకాహారాన్ని ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ సంవత్సరం పోషణ అభియాన్ పోషణ పక్వాడా కార్యక్రమం లో నాలుగు థీమ్స్ కలిగి ఉన్నాయి. వెయ్యి రోజుల సంరక్షణపై శ్రద్ధ వహించుట, లబ్ధిదారులు తమంతట తామే పోషణ ట్రాకర్‌లో నమోదు చేసుకున్న విధానం పట్ల ప్రచారం చేయుట, కమ్యూనిటీ ఆధారిత నిర్వహణ కార్యక్రమం అమలు చేయడం ద్వారా పిల్లల్లో పోషకాహార లోపం నివారించుట, పిల్లల్లో ఊబకాయాన్ని తగ్గించడానికి ఆరోగ్యకరమైన జీవనశైలి అలవాటు చేసుకునేలా చేయడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అన్నారు. ఈ కార్యక్రమంలో ఎం. ఎస్. కే.ఉమా, అంగన్వాడీ కార్యకర్త అరుణ తల్లులు పాల్గొన్నారు.

పవన్ కళ్యాణ్ స్పందించినా ఫలితం శూన్యం..!

- పరిష్కారం కాని శాసనాపల్లి- పెదవేమలి గెడ్డపై వంతెన

- గతంలో మాట తప్పిన విశాఖ డెయిరీ

- ఇబ్బందులు పడుతున్న శాసనాపల్లి గ్రామస్థులు

విశాలాంధ్ర-జామి: ఈగ్రామం జామి మండలంలో ఒక చివరన ఉంటుంది. పేరు శాసనాపల్లి. ఇక్కడ దాదాపు 100మందికి పైగా జనాబా నివశిస్తున్నారు. ఇక్కడ నుంచే పలు ఉన్నతమైన ఉద్యోగాలలో మంచి పేరు తెచ్చుకున్నవారు సైతం ఉన్నారు. అటువంటి ఈగ్రామానికి ఎన్నో ఏళ్ళగా ఇతర ప్రాంతాలకు రాకపోకలు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్నాయి. ఈగ్రామానికి పక్కనే గంట్యాడ మండలంలోని పెదవేమలి గ్రామం ఉంది. అలాగే జిల్లా కేంద్రమైన విజయనగరానికి అత్యంత తక్కువ దూరం ఉంది. కానీ శాసనాపల్లి నుంచి పెదవేమలి వెళ్ళాలంటే మధ్యలో గెడ్డ ఉంటుంది. ఈగెడ్డను దాటుకుని వెళితేనే ఆవతల గ్రామాలకు వెళ్ళగలం. నీరు తక్కువగా ఉన్న సమయంలో గ్రామస్థులు రాకపోకలు చేస్తున్నారు. ఏమాత్రం నీరు వచ్చినా రాకపోకలు బంద్ అవుతున్నాయి. ఇక ప్రధానంగా చెప్పుకోవాల్సింది. ఇక్కడ విద్యార్థులు ఉన్నత పాఠశాలకు వెళ్ళాలంటే ఈగెడ్డ దాటి పెదవేమలి వెళ్ళాల్సిందే. నీరు ఎక్కువగా వచ్చే సమయంలో వీరి శెలవులు తప్పవు. దీంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు.

మాట తప్పిన విశాఖ డెయిరీ... గతంలో విశాఖ డెయిరీ చైర్మన్‌గా ఆడారి తులసీరావు ఉన్న సమయంలో ఇక్కడ రైతుల, గ్రామస్థుల కష్టాలను స్వయంగా పరిశీలించి వంతెన నిర్మాణం చేస్తామని హామీ ఇచ్చారు. ఈసమయంలో ఆమె కుమార్తె, యలమంచిలి మున్సిపల్ చైర్ పర్సన్ సైతం హాజరయ్యారు. కానీ ఏళ్ళు గడిచినా వంతెన మాట పట్టించుకునేవారే కరువయ్యారు. ఎంత మంది అధికారంలోకి వచ్చినా వంతెన నిర్మాణంపై హామీలు మాత్రమే ఇస్తున్నారు.

పవన్ కళ్యాణ్ స్పందించినా ఫలితం లేదు... తమ కష్టాలను గ్రామానికి చెందిన ఓ యువకుడు ఎక్స్ వేదికగా డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్‌కు వివరించారు. దీనికి వెంటనే స్పందించిన పవన్ కళ్యాణ్ ఈవంతెన నిర్మాణంపై జిల్లా కలెక్టర్, ఇతర ఉన్నతాధికారులతో నేరుగా మాట్లాడారు. సమస్యను పరిష్కరించడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. పవన్ వంటి నాయకుడు స్పందించిందారని తెలిసి గ్రామస్థులతో పాటు మండల వాసులు తీవ్ర ఆనందానికి లోనయ్యారు. కానీ నెలలు గడుస్తున్నా పవన్ స్పందన గాలిలోకి కలిసి పోయిందని పలువురు నిట్టూర్పు విడుస్తున్నారు. ఈ గెడ్డపై వంతెన నిర్మాణం చేస్తే ఈఒక్క గ్రామానికే కాకుండా అనేక గ్రామాలకు ఉపయోగపడుతుంది. ఇప్పటికైనా పాలకులు స్పందించి శాసనాపల్లి గెడ్డపై వంతెన నిర్మాణం చేయాలని స్థానికులు కోరుతున్నారు.

ఓటర్లు తమ ధరఖాస్తు స్థితిని తెలుసుకోవచ్చు

- జిల్లాలో ప్రస్తుతం ఓటర్ల సంఖ్య 15,68,048... - జిల్లా రెవెన్యూ అధికారి శ్రీనివాసమూర్తి

విశాలాంధ్ర-విజయనగరం : ఓటరు జాబితాలో పేరు నమోదు, తొలగింపు, సవరణ, ఇతర క్లెయిములకు సంబంధించిన అంశాలపై చేసిన ధరఖాస్తుల స్థితిని ఎప్పటికప్పుడు తెలుసుకొనే అవకాశాన్ని భారత ఎన్నికల కమిషన్ కల్పించిందని జిల్లా రెవెన్యూ అధికారి ఎస్.శ్రీనివాసమూర్తి తెలిపారు. సీఈఓఆంధ్రా.ఎన్ఐసి.ఇన్ వెబ్‌సైట్‌లో వివరాలు ఉంటాయని చెప్పారు. వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో డిఆర్ఓ తమ ఛాంబర్‌లో గురువారం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ఈ నెలలో వచ్చిన క్లెయిములు, వాటి స్థితిగతులను వివరించారు. జిల్లాలో సవరణ అనంతరం జనవరి 6న ప్రచురించిన ఓటర్ల జాబితా ప్రకారం 15,68,048 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. నియోజకవర్గాలవారీగా ఓటర్ల జాబితాను వివరించారు. పోలింగ్ కేంద్రాల రేషనలైజేషన్, ఓటర్ల రేషనలైజేషన్ ప్రక్రియలో రాజకీయ పార్టీలు భాగస్వాములు కావాలని కోరారు. దీనికోసం ముందుగానే ఆయా పార్టీలు తమ ఏజెంట్ల ద్వారా క్షేత్రస్థాయిలో అధ్యయనం చేసి, వివరాలను సేకరించి సన్నద్ధంగా ఉంటే ప్రక్రియను సులువుగా పూర్తి చేయవచ్చునని డిఆర్ఓ సూచించారు. ఈ సమావేశంలో ఎన్నికల సూపరింటిండెంట్ భాస్కరావు, రాజకీయ పార్టీల ప్రతినిధులు టిడిపి నుంచి కుటుంబరావు, వైకాపా నుంచి శ్రీనివాసరెడ్డి, భాజాపా నుంచి అప్పారావు, బిఎస్పి నుంచి సోములు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి : ఎస్ఐ

విశాలాంధ్ర-నెల్లిమర్ల : మండలంలో ప్రతీ గ్రామంలో పెద్దలు యువత మరియు ప్రజల సహాయంతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని నెల్లిమర్ల ఎస్ఐ బి గణేష్ అన్నారు. గురువారం స్థానిక కార్యాలయంలో మహిళ పోలీసులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామాల్లో మతపరమైన కట్టడాలు పరిరక్షణలో భాగంగా దేవాలయాలు, చర్చిలు, మసీదులు ల్లో తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు అయ్యేటట్లుగా చూడాలన్నారు. ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం వలన ఇవి నేర నియంత్రణలో ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. గంజాయికి సంబంధించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు తెలుసుకోవాలని, గంజాయి లభ్యత కి సంబంధించిన సర్వే క్యూఆర్ కోడ్‌ను ప్రతి గ్రామంలో అన్ని వాట్సప్ గ్రూపుల్లో పోస్ట్ చేసి ప్రజల నుంచి సర్వే సమాచారం తెలుసుకోవా లన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళలు, బాలికల భద్రత కోసం శక్తి యాప్ ప్రవేశపెట్టిందన్నారు. ఈ యాప్ మహిళలపై వేధింపులు, ఇతర హింసాత్మక ఘటనలను నివారించటానికి ఉపయోగపడు తుందన్నారు. ఈ సమావేశంలో సిబ్బంది, మహిళ పోలీసులు పాల్గొన్నారు.

టాలెంట్ టెస్ట్లో విద్యానికేతన్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర-రాజాం : జాతీయ స్థాయిలో జరిగిన 'ఇండియన్ టాలెంట్ ఒలింపియాడ్ (గణితం)' టెస్ట్లో రాజాంలోని శ్రీవిద్యానికేతన్ స్కూల్ విద్యార్థులు చక్కనైన ప్రతిభ కనబరిచారు. 6వ తరగతి చదువుతున్న శిమ్మ పూర్ణ తేజ రాష్ట్రస్థాయిలో 10 వ ర్యాంకు, 9వ తరగతి చదువుతున్న నల్లా భాగ్యలక్ష్మి రాష్ట్రస్థాయిలో 25వ ర్యాంకు సాధించారు. విద్యార్థులను స్కూల్ కరస్పాండెంట్ గట్టిపాపారావు, ప్రిన్సిపాల్, సిబ్బంది అభినందించారు.

బడి ఈడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలి

మండల విద్యాశాఖ అధికారులు నాగభూషణరావు, బాల భాస్కరరావు

విశాలాంధ్ర-వేపాడ : బడి ఈడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి ప్రభుత్వ అందిస్తున్న సంక్షేమ ఫలాలను, ఉన్నత విద్యను సద్వినియోగం చేసుకోవాలని మండల విద్యాశాఖ అధికారులు ఎం.నాగభూషణరావు పి.బాల భాస్కరరావులు అన్నారు.జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా విద్యాశాఖ అధికారి సూచనల మేరకు మండల కేంద్రమైన వేపాడ, వల్లంపూడి పంచాయతీ పరిధిలో ఉన్నటువంటి అంగనవాడి కేంద్రాల్లో గల 5 సంవత్సరాల దాటిన బడి ఈడు పిల్లలందరిని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని జంట గ్రామాలైన వేపాడ,వల్లం పూడి గ్రామాల వీధుల్లో ర్యాలీ నిర్వహించారు.అలాగే అంగన్వాడి కేంద్రాలను సందర్శించి ప్రభుత్వ పాఠశాలలో చేర్పించే విధంగా కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో వేపాడ వల్లంపూడి పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సిఆర్పీలు అంగన్వాడి టీచర్లు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ప్రభుత్వ బడులతో ఉజ్వల భవిష్యత్తు

విశాలాంధ్ర-చీపురుపల్లి : ప్రభుత్వ బడులలో మీ పిల్లలను చేర్పించి ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేయండి అంటూ చీపురుపల్లి మండలంలోని మెట్టపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిబ్బంది గ్రామాల వారీగా పర్యటిస్తూ ప్రభుత్వ బడిలో పిల్లల్ని చేర్పించాలని కోరుతున్నారు. ప్రత్యేకించి ప్రభుత్వం అమలు చేస్తున్న విద్యాసంక్షేమ పథకాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలంటూ వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తూ పలువురు విద్యార్థులను పాఠశాలల్లో చేర్పించడానికి వినూత్న ప్రయత్నం చేస్తున్నారు. మండలంలోని మెట్టపల్లి గ్రామంలో గల ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు సిబ్బంది చేస్తున్న కృషికి పలువురు మన్ననలు పొందుతున్నారు. ఈ మేరకు గురువారం నాడు చీపురుపల్లి మండలంలోని కరకాము, సంకుపాలెం, పత్తికాయవలస గ్రామాల్లో ఉపాధ్యాయ సిబ్బంది పర్యటించి గ్రామాల వారీగా విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ప్రైవేటు పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించి వేలకు వేలు బిల్లులు చెల్లించుకుంటూ అవస్థలు పడేవారు ప్రభుత్వ పాఠశాలలో తమ పిల్లలను చేర్పించి వారికి మంచి భవిష్యత్తును అందజేయాలని ఈ సందర్భంగా ఉపాధ్యాయ సిబ్బంది కోరారు. మండల విద్యాశాఖ సారాధ్యంలో ఉపాధ్యాయ సిబ్బంది గ్రామాల వారిగా పర్యటిస్తున్న తీరుకి పలువురు అభినందనలు తెలియజేస్తున్నారు.

29వ డివిజన్‌లో సహాయ కమిషనర్ పర్యటన

విశాలాంధ్ర-విజయనగరం : నగరంలోని 29వ డివిజన్‌లో గురువారం జరిగిన వార్డు పర్యటనలో విజయనగరం నగరపాలక సంస్థ సహాయ కమిషనర్ కే అప్పలరాజు పాల్గొన్నారు. డివిజన్ ప్రాంతంలో పర్యటించి స్థానిక సమస్యలను తెలుసుకున్నారు. అయితే ఖాళీ స్థలాలలో నిరుపయోగంగా పడి ఉన్న చెత్తా చెదారాలను గమనించి సిబ్బందిని అప్రమత్తం చేశారు. చెత్తాచెదారాలు నిలువ ఉండడం వల్ల దోమలు వృద్ధి చెంది ప్రజారోగ్యం దెబ్బతినే అవకాశం ఉంటుందని తెలిపారు. పారిశుద్ధ్య పర్యవేక్షకులు, ఇతర సిబ్బంది, కార్యదర్శులతో పర్యటించిన ఆయన స్థానిక సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించి ప్రజలకు మెరుగైన సౌకర్యాలను అందించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం జిల్లా కలెక్టర్ ఆదేశాలతో, కమిషనర్ పల్లి నల్లనయ్య సూచనలతో డివిజన్ పర్యటనలు చేపడుతున్నామన్నారు. ప్రతి గురువారం ఒక్కో డివిజన్ చొప్పున పర్యటించి స్థానిక సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నా మన్నారు. 29వ డివిజన్లో ఖాళీ స్థలాల్లో నిరుపయోగంగా చెత్తాచెదారాలు పేరుకుపోవడాన్ని గమనించామన్నారు. వాటిని తక్షణమే తొలగించి ఆయా ఖాళీ స్థలాల యజమానులకు సమాచారం అందించాలన్నారు. విద్యుత్ దీపాలు, నీటి పంపిణీ విధానం సక్రమంగా ఉండాలని సిబ్బందికి ఆదేశించారు.

ఉపాధ్యాయులకు ఘన సన్మానం

విశాలాంధ్ర-గరివిడి : జడ్.పి.హెచ్.ఎస్ కాపుశంభం స్కూల్ కాంప్లెక్స్‌లో సుదీర్ఘకాలం కాంప్లెక్స్ రిసోర్స్ పర్సన్స్‌గా పనిచేసిన ఏ.వి శ్రీనివాస్, పొట్నూరు నాగేశ్వరరావు, డి సతీష్ లను మండల విద్యాశాఖ అధికారి లు శ్రీ ఏ రామారావు, అప్పన్న స్కూల్ కాంప్లెక్స్ చైర్ పర్సన్ డి రాము , సెక్రెటరీ ఎ .నిర్మల కుమారి ఆధ్వర్యంలో ఉపాధ్యాయులంతా ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా విద్యారంగానికి వారు చేసిన సేవలను పలువురు వక్తలు కొనియాడారు. మండల విద్యాశాఖ అధికారి రామారావు గారు మాట్లాడుతూ కాంప్లెక్స్ లో రిసోర్స్ పర్సన్స్ గా వ్యవహరిస్తూ టీచర్లు అందర్నీ చైతన్యవంతులుగా చేసి, ప్రభుత్వ కార్యక్రమాలన్నీ చక్కగా ఉపాధ్యాయులకు అర్థమయ్యే విధంగా చెప్పారన్నారు. వీరు సేవలకు గుర్తింపుగానే కాంప్లెక్స్ లో ఉన్న ఉపాధ్యాయులందరూ ఈ సన్మానం చేస్తున్నట్టు చెప్పారు. కాంప్లెక్స్ పరిధిలో ఉన్న 16 పాఠశాలల హెడ్మాస్టర్లు అందరు కూడా పాల్గొన్నారు. ఈ కార్యక్రమం సూరి శ్రీను అధ్యక్షతన జరిగింది.

పౌష్టికాహారంపై అవగాహన కలిగి వుండాలి

ఐసిడిఎస్ సూపర్‌వైజర్ డి.సునీత

విశాలాంధ్ర-జామి: చిన్నారులకు పెట్టే పౌష్టికాహారంతోపాటు బాలింతలు, గర్భిణీలు తీసుకునే పౌష్టికాహారంపై పూర్తి స్థాయిలో అవగాహన కలిగివుండాలని ఐసిడిఎస్ జామి క్లస్టర్ సూపర్‌వైజర్ డి.సునీత సూచించారు. గురువారం మండలంలోని లక్ష్మీపురంలో పోషన్ పక్వాడాలో భాగంగా స్థానిక అంగన్‌వాడీ సిబ్బంది పౌష్టికాహార పక్షోత్సవాలను నిర్వహించారు. ఈకార్యక్రమానికి స్థానిక సర్పంచ్ ప్రతినిధి సత్యంతో పాటు మండల టీడీపీ మాజీ అధ్యక్షుడు, సీనియర్ నేత గనివాడ ఎర్నాయుడులు హాజరయ్యారు. ముందుగా సూపర్‌వైజర్ ఆధ్వర్యంలో గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం పలు ప్రాంతాలలో మహిళలకు పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. అనంతరం గర్భిణీలు, బాలింతలకు అంగన్‌వాడీ కేంద్రంలో పలు విషయాలను వివరించారు. అలాగే ఐసిడిఎస్ ద్వారా ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. ఈకార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది, ఆశాలు, స్థానిక అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

చలివేంద్రం ఏర్పాటు అభినందనీయం : భీశెట్టి

విశాలాంధ్ర-విజయనగరం రూరల్ : నగరంలోని కార్పొరేషన్ కార్యాలయం ఎదురుగా తోపుడు బండి పై పళ్ళు అమ్ముకుంటూనే ప్రజలకు వేసవిలో దాహార్తిని తీర్చాలని తన సొంత నిధులతో చలివేంద్రం ఏర్పాటు చేసిన పట్నాల శ్రీనివాసరావు అభినందనీయుడని జిల్లా పౌరవేదిక అధ్యక్షుడు భీశెట్టి బాబ్జి అన్నారు. గురువారం కార్పొరేషన్ కార్యాలయం సమీపంలోని వీరబ్రహ్మేంద్రస్వామి విగ్రహం వద్ద ఆయన చలివేంద్రం ప్రారంభించిన అనంతరం విలేకరులతో మాట్లాడుతూ పట్నాల శ్రీనివాసరావు తన తోపుడు బండిపై జిల్లాకి క్యాన్సర్ ఆసుపత్రి కావాలని కోరుతూ ఒక బ్యానర్‌ని తగిలించుకుని వ్యాపారం చెయ్యడం పౌరుడిగా తన బాధ్యతని నిర్వర్తిస్తాడాని భీశెట్టి అన్నారు సమాజంలో చాలామంది పెద్ద వ్యాపారాలుచేసి కోట్ల రూపాయలు గడించినా సామాన్యులకు కోసం ఆలోచించడంలో వెనుకబడిన ఉన్నారని, శ్రీనివాసరావు తనకి లేకపోయినా సాటి మనిషి ఆపదలో ఉంటే ఆదుకోవాలని నిరంతరం తపన పడుతుంటాడాని, అధికారులు, పాలకులు చెయ్యాల్సిన పని సామాన్య వ్యక్తిగా క్యాన్సర్ బాధితులకి ఆర్థిక సహాయం చేస్తుంటాడాని అన్నారు, ప్రజాసంఘాలు, పట్టణంలో అన్ని ప్రాంతాల్లో చలివేంద్రాలు ఏర్పాటుచేయాలని, నగర కార్పొరేషన్ అధికారులు బాధ్యత తీసుకోవాలని భీశెట్టి కోరారు.ఈ కార్యక్రమంలో నిర్వాహకుడు పట్నాల శ్రీనివాసరావు, తోపుడు బళ్ల యజమానులు పాల్గొన్నారు.

మంచి జీవనశైలే ఆరోగ్యవంతమైన జీవితానికి నాంది

ఐసిడిఎస్ సూపర్వైజర్ శ్రీదేవి

విశాలాంధ్ర-మెరకముడిదాం : మంచి జీవనశైలితో ఆరోగ్యవంతమైన జీవితానికి నాంది పలక వచ్చని ఐసిడిఎస్ పర్యవేక్షరాలు శ్రీదేవి అన్నారు. పోషణ్ పక్వాడ్ పక్షోత్సవాల్లో భాగంగా గురువారం మండలంలో గల చెల్లాపురంలో గర్భిణీలకు తల్లులకు ఆమె ఆధ్వర్యంలో అవగాహన సదస్సు జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న తెలుగుదేశం నేత మాజీ సర్పంచ్ రెడ్డివరం మాట్లాడుతూ ప్రభుత్వం మాతా శిశువుల సంరక్షణ కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రవేశపెడుతుందని వీటిని సద్వినియోగపర్చుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో భాగంగా చిన్నారులకు వెయ్యి రోజుల సంరక్షణ అనే కార్యక్రమంతో స్త్రీ, శిశు సంక్షేమ శాఖ పలు సూచనలు సలహాలు చేస్తుందని వీటిని సద్వినియోగపరచుకోవాలి అన్నారు. అలాగే అంగన్వాడి కేంద్రాల ద్వారా అందుతున్న సేవలను సద్వినియోగపరచుకొని నిత్యం అందిస్తున్న పౌష్టికాహారం తీసుకొని ఇంటివద్ద కూడా సమతుల్యమైన పౌష్టికాహారం తీసుకుంటే చిన్నారులను సంపూర్ణ ఆరోగ్యవంతులుగా తయారు చేయచ్చని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది ముత్యాలనాయుడు, సత్యనారాయణ, తల్లులు, గర్భిణీలు, సెక్రటరీ జి సంతోష్ ఏఎన్ఎం వెంకటరమణమ్మ, ఆషా బి శ్రీదేవి అంగన్‌వాడీ టీచర్స్ కె జయమ్మ, బి ఆదిలక్ష్మి, బి లక్ష్మి,డి సింహాచలం, ఆయా కె.నాగమణి పాల్గొన్నారు.

గ్రేడ్-1 మున్సిపల్ కమీషనర్‌గా రాజాం కమిషనర్ రామప్పలనాయుడు ఉద్యోగున్నతి

విశాలాంధ్ర-రాజాం : రాజాం మున్సిపల్ కమీషనర్ జె.రామప్పలనాయుడుకు పదోన్నతి లభించింది. ఇప్పటివరకు ఆయన గ్రేడ్-2 మున్సిపల్ కమీషనర్ హోదాలో ఉన్నారు. పదోన్నతి లభించడంతో గ్రేడ్-1 అధికారి హోదా దక్కింది. 2018 లో తూర్పుగోదావరి జిల్లా ముమ్మడివరం మున్సిపల్ కమీషనర్ గా నియమితులైన ఆయన సుమారు రెండేళ్లు అక్కడ పనిచేసారు. ఆ తరువాత నెల్లిమర్ల మున్సిపల్ కమీషనర్ బదిలీ అయ్యారు. అక్కడ దాదాపుగా ఏడాదిన్నర పనిచేసిన ఆయనకు గ్రేడ్-2 పదోన్నతి లభించడంతో శ్రీకాకుళం మున్సిపల్ కార్పొరేషన్ కు అసిస్టెంట్ కమీషనర్ గా నియమితు లయ్యారు. అక్కడ నుంచి పార్వతీపురం మన్యం జిల్లాకు బదిలీ అయ్యారు. పార్వతీపురం మున్సిపల్ కమీషనర్ గా నియమితులయ్యారు. అక్కడ సుమారు రెండేళ్లు పనిచేసిన ఆయన గత ఏడాది జరిగిన ఎన్నికల ముందు సొంత జిల్లాల ఉద్యోగుల బదిలీల్లో రాజాం మున్సిపల్ కమీషనర్ గా బదిలీపై వచ్చారు. అప్పటి నుంచి రాజాం మున్సిపల్ కమీషనర్ గా కొనసాగుతున్నారు. రెండు రోజుల క్రితం కొంతమంది కమీషనర్లకు ఉద్యోగన్నతులు కల్పిస్తూ ప్రభుత్వం జీవో జారీ చేసింది. వాటిలో రాజాం కమీషనర్ రామప్పలనాయుడుకు గ్రేడ్-1గా ఉద్యోగన్నతి లభించింది. ఈ సందర్భంగా ఆయనకు మేనేజర్ శ్రీనివాసరావు, శానిటరీ ఇన్స్పెక్టర్ సిహెచ్ ప్రసాద్, ఏఈ వెంకట్, టిపిఓ చిరంజీవి, మెప్మా టిఎంసి ఎం.వి.రత్నం, సర్వేయర్ సత్యనారాయణ, సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

ప్రకృతి వ్యవసాయపై జిల్లా అధికారుల బృందం పరిశీలన

విశాలాంధ్ర-సంతకవిటి/రాజాం : సంతకవిటి మండలం గోవిందపురం పంచాయతీలో ప్రకృతి వ్యవసాయం ఏ విధంగా జరుగుతుందో జిల్లా ప్రకృతి వ్యవసాయ విభాగం అధికారులు (రీజనల్ టీం) ప్రకాష్ , వరప్రసాద్ ఎడిషనల్ డిపిఎం స్వామి నాయుడు యూనిట్ ఇన్చార్జ్ పాత్రను వెంకటరమణ వెరిఫికేషన్ కి రావడం జరిగింది. ఖరీఫ్ సీజన్లో రైతులు నవధాన్యాలు సాగు పైన ఏ విధంగా అవగాహన కలిగి ఉన్నారు. రైతులకు కావలసిన విత్తనాలు రైతు సేవ కేంద్రం వద్ద ఉన్న విత్తనాలు ప్రకృతి వ్యవసాయ బృందం కొనుగోలు చేయవలసిన విత్తనాలు ఏ విధంగా నిధులు సమీకరణ చేస్తున్నారో క్షేత్రస్థాయిలో పరిశీలన కోసం జిల్లా బృందం రావడం జరిగింది గ్రామంలో ఉండే రైతులతో మాట్లాడి నవధాన్యాలు సాగు ప్రకృతి వ్యవసాయం ఆచరించిన పద్ధతులు వారికి వచ్చిన దిగుబడి వారి అనుభవాలు అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ సంవత్సరం ఖరీఫ్ లో గ్రామంలో ఉండే రైతులందరూ తమకున్న పూర్తి విస్తీర్ణంలో ఎటువంటి ఎరువులు పురుగుమందులు వాడకుండా ప్రకృతి వ్యవసాయం సాగు చేయాలని కోసం ప్రధాన పంటకు కావలసిన పోషకాలు ఈ నవధాన్యాలు సాగువలనే లభిస్తుందని 12 కేజీలు ఎకరా విస్తీర్ణానికి వేసుకుంటే పది టన్నుల పచ్చిరొట్ట ఎరువు నేలకు అందుతుందని చెప్పడం జరిగింది.

పన్నులు చెల్లించి నగర అభివృద్ధికి సహకరించండి

నగర పాలక కమిషనర్ పల్లి నల్లనయ్య

విశాలాంధ్ర-విజయనగరం : ఆస్తి పన్నుదారులకు రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న రాయితీ సౌకర్యాలను పొంది తక్షణమే పన్నులను చెల్లించి నగరాభివృద్ధిలో భాగస్వామ్యులు కావాలని విజయనగరం నగరపాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య పిలుపునిచ్చారు. ఈ మేరకు గురువారం ఆస్తి పన్నుదారులను మరింత చైతన్యపరిచేందుకు వినూత్న రీతిలో క్లాప్ వాహనాలతో పాటు సిబ్బంది నగరంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. రెవెన్యూ ఇన్స్పెక్టర్లు, పారిశుధ్య పర్యవేక్షకులు, కార్యదర్శులు అధిక సంఖ్యలో పాల్గొన్న ర్యాలీని కమిషనర్ పల్లి నల్లనయ్య ప్రారంభించారు. ఈ ర్యాలీ అన్నా కాంటీన్ వద్ద ప్రారంభమై గంట స్తంభం, కన్యకా పరమేశ్వరి ఆలయం, %చీజూ% రోడ్, వెంకటలక్ష్మి జంక్షన్, రైల్వే స్టేషన్, మయూరి జంక్షన్, అంబేద్కర్ జంక్షన్,రింగ్ రోడ్ ఐస్ ఫ్యాక్టరీ జంక్షన్, సన్ స్కూల్, అల్లూరి సీతారామరాజు విగ్రహం, రైతు బజారు, కల్కి భగవాన్ టెంపుల్, నీళ్ళట్యాంకు, అంబటి సత్రం, మూడులాంతర్లు, పైడితల్లమ్మ ఆలయం మీదుగా నగరపాలక సంస్థ కార్యాలయం వరకు సాగింది. ఈ సందర్భంగా కమిషనర్ పల్లి నల్లనయ్య మీడియాతో మాట్లాడుతూ 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను ఇంటి పన్ను, ఖాళీ స్థలముల పన్నులను ఏక మొత్తంలో చెల్లించినట్లయితే 5 శాతం రాయితీ సౌకర్యాన్ని అలాగే 2024-25 ఆర్థిక సంవత్సరపు బకాయిలను ఏక మొత్తంలో ఒకేసారి చెల్లించినట్లయితే 50% శాతం వడ్డీ మాఫీ సౌకర్యాన్ని ప్రభుత్వం కల్పించిందన్నారు. ఈనెల 30వ తేదీలోగా చెల్లించిన వారికి మాత్రమే ఈ అవకాశం ఉంటుందన్నారు. కావున పన్నుదారులు తక్షణమే ఈ ఆర్థిక సంవత్సరం మొత్తం పన్నును చెల్లించి ఐదు శాతం రాయితీ సౌకర్యాన్ని, గత ఆర్థిక సంవత్సరపు బకాయి మొత్తాన్ని చెల్లించి 50% వడ్డీ మాఫీ సౌకర్యాన్ని పొందాలని కోరారు. సకాలంలో పన్నులు చెల్లించి నగరాభివృద్ధికి సహకరించాలని కోరారు. ఆన్లైన్ విధానంలో పన్ను చెల్లింపు కొరకు cdma.ap.gov.in అనే వెబ్సైట్ ద్వారా పన్ను చెల్లింపు చేసుకోవచ్చన్నారు. పాత డిమాండ్ నోటీసు లేదా ఇదివరకు చెల్లించిన ఆస్తి పన్ను యొక్క రసీదు చూపించి పన్నులు చెల్లించవచ్చునని చెప్పారు. ప్రజల సౌకర్యార్థం పన్నుల చెల్లింపునకై నగరపాలక సంస్థ కార్యాలయంలో ప్రత్యేక కౌంటర్ ను ఏర్పాటు చేయడమైనదని తెలిపారు. చెక్కులు లేదా డీడీలు ద్వారా చెల్లించుటకు సంబంధిత వార్డు సచివాలయం నందు అడ్మిన్ సెక్రటరీని సంప్రదించవచ్చని తెలిపారు. పురమిత్ర యాప్ ను డౌన్లోడ్ చేసుకొని కూడా పన్నులు చెల్లించవచ్చని తెలిపారు. పురమిత్ర ఫోన్ నెంబర్ 939011 33 99 అనే నెంబరును తమ యొక్క మొబైల్ ఫోన్లో నిక్షిప్తం చేసుకుని తద్వారా ఆన్లైన్ చెల్లింపులు చేసుకోవచ్చని తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన ఈ అద్భుత అవకాశాన్ని వినియోగించుకోవాలని చెప్పారు. తాము చేపట్టిన ర్యాలీ ద్వారా ఇంటి యజమానులతో పాటు వాణిజ్యపరంగా పన్నులు చెల్లించిన వారికి వడ్డీ మాఫీ వల్ల అధిక ప్రయోజనం చేకూరుతుందని అన్నారు.

అగ్నిప్రమాదాలపై విద్యార్థులకు అవగాహన

విశాలాంధ్ర-కొత్తవలస:జాతీయ అగ్నిమాపక వారోత్సవాలు-2025లో భాగంగా కొత్తవలస మండలంలోని అప్పన్నపాలెం వద్దనున్న ఓపి జిందాల్ భారతి విద్యా మందిర్ పాఠశాలలో గురువారం కొత్తవలస అగ్నిమాపక అధికారి వై.అశోక్ కుమార్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అగ్నిప్రమాదాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ రకాల అగ్ని ప్రమాదాలు సంభవించే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. అగ్నిని ఆర్పు పద్ధతుల గురించి, సిఓ2, ఫోమ్, వాటర్, డీసీపీ పౌడర్ ఎక్సటింగుషర్స్ వంటి ఉపకారణాలను వినియోగించు విధానం గురించి,విపత్తుల సమయంలో ప్రమాదాల నుంచి తప్పించుకొని సురక్షిత ప్రాంతాలకు తరలించు పద్ధతులు గురించి, క్షతగాత్రులను తరలించు పద్ధతుల గురించి అవగాహన కల్పించారు. గ్రామీణ అగ్ని ప్రమాదాల గురించి, గ్యాస్, విద్యుత్ ఫైర్ లు గురించి ముఖ్యంగా అవగాహన కల్పించి, అగ్నిమాపక విన్యాసాలు, మాక్ డ్రిల్స్‌ను (ఎవక్యుయేషన్ డ్రిల్) నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది ఎల్.ఎఫ్ ఎస్.కనకారావు, ఎల్.ఎఫ్ కె.శివకృష్ణ, శారద ఇండస్ట్రీస్ అగ్నిమాపక సిబ్బంది, సేఫ్టీ మేనేజర్ పద్మాకర్, ఫైర్ ఆఫీసర్ రాజశేఖర్, స్కూల్ ప్రిన్సిపల్ విశ్వనాథం తదితరులు పాల్గొన్నారు.

మండలాల్లో ఈ-వేస్ట్ సేకరణ కేంద్రాలు

- స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి
- వాట్సాప్ గవర్నన్స్‌కు ప్రాచుర్యం కల్పించాలి
- జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్



విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : మున్సిపాలిటీలతోపాటు అన్ని మండలాల్లో కూడా ఈ-వేస్ట్ సేకరణ కేంద్రాలను ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆదేశించారు. ఈ నెల 19వ తేదీ మూడో శనివారం నిర్వహించే స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమం నాటికి ఈ వేస్ట్ సేకరణ కేంద్రాలను ఏర్పాటు చేయాలని సూచించారు. స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంపై మున్సిపల్ కమిషనర్లు, ఎంపిడిఓలు, ఈఓపిఆర్డిలతో కలెక్టర్ తమ ఛాంబర్‌నుంచి గురువారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. శనివారం నిర్వహించాల్సిన స్వచ్ఛాంధ్ర కార్యక్రమంపై సమీక్షించారు. ఈ వారం ఈ-చెక్ అన్న అంశాన్ని ప్రభుత్వం నిర్దేశించిందని, దానికి అనుగుణంగా కార్యక్రమాన్ని నిర్వహించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో 13 శాఖలు భాగస్వాములు కావాలని, ఆయా శాఖలపరంగా చేయాల్సిన విధులను, అంశాలను వివరించారు. గ్రామ, వార్డు స్థాయిల్లో జరిగిన కార్యక్రమాలను సైతం యాప్‌లో అప్‌లోడ్ చేయాలని ఆదేశించారు. చేసిన కార్యక్రమాలను బట్టే జిల్లాకు ర్యాంకింగ్ వస్తుందని, దీనిపై దృష్టి పెట్టాలని సూచించారు. అదేవిధంగా ఈవారం ఈ-చెక్ అంశంతోపాటుగా, చారిత్రక ప్రదేశాలు, దేవాలయాలు, పర్యాటక ప్రాంతాలు, ఆసుపత్రులు, మార్కెట్లు, పట్టణ కేంద్రాలను పరిశుభ్రం చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమాల్లో ఎన్‌జీఓలు, యువత, సామాన్య ప్రజలను సైతం పెద్ద ఎత్తున భాగస్వామ్యం చేయాలని సూచించారు. పట్టణాల్లో, మండలాల్లో ఈ వేస్ట్ సేకరణ కేంద్రాలను మహిళా స్వయం సహాయక సంఘాలే నిర్వహిస్తాయని, దీనికోసం సంఘ సభ్యులకు శిక్షణ ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. ఎలక్ట్రానిక్ చెత్త సేకరణలో భాగంగా ఆర్ఆర్ఆర్ (రెడ్యూస్, రీ సైకిల్, రీ యూజ్)పై దృష్టి పెట్టాలని చెప్పారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన వాట్సాప్ గవర్నన్స్‌పై దృష్టి పెట్టి, ప్రాచుర్యం కల్పించాలని కోరారు. పిజిఆర్ఎస్ వినతులను సంపూర్ణంగా, అర్జీదారుడు సంతృప్తి పడే విధంగా పరిష్కరించాలని చెప్పారు. అప్పుడే వారి నుంచి ప్రభుత్వానికి సరైన ఫీడ్‌బ్యాక్ వస్తుందని స్పష్టం చేశారు. పింఛన్లను పంపిణీ చేసే సమయంలో ప్రజలు తెలియజేసే సమస్యలను కూడా విని, వాటిని పరిష్కరించేందుకు సచివాలయ సిబ్బంది కృషి చేయాలని కలెక్టర్ కోరారు.

నేరాల నియంత్రణలో భాగంగా వివిధ అంశాలపై ప్రజలకు అవగాహన

విశాలాంధ్ర-డెంకాడ : ఎస్పీ ఆదేశాలు మేరకు వివిధ గ్రామాల ప్రజలకు, ముఖ్యంగా యువతకు, స్టూడెంట్స్‌కు నేరాల నియంత్రణలో భాగంగా గురువారం డెంకాడ మండల పరిధిలో డెంకాడ ఎస్సై ఎ. సన్యాసి నాయుడు మరియు సిబ్బంది అయిన ఏ ఆర్ హెచ్ సి రామకృష్ణ కానిస్టేబుల్ సత్యన్నారాయణ కలసి పెదతాడివాడ ప్రభుత్వ పాఠశాలలో మెర్సీ మిషన్ హై స్కూల్లో గొడ్డుపాలెం, బంటుపల్లి గ్రామాల్లో అనేక మంది ప్రజలకు వివిధ అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో మత్తు పదార్థాలకు బానిస కాకుండా మత్తు పదార్థాలను వ్యతిరేఖిస్తూ ఎక్కడ అయిన మత్తు పదార్థాల పట్ల సమాచారం ఉన్నట్లయితే తప్పకుండ పోలీస్ వారికి సమాచారం తెలియజేసే విధంగా సైబర్ క్రైమ్ పై అవగాహన పరుస్తూ సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరుతూ మహిళలపై నేరాలను వ్యతిరేఖిస్తూ మహిళ పై నేరాలకు పాల్పడిన వారికి వివిధ శిక్షలను తెలియజేస్తూ. రోడ్డు ప్రమాదల విషయంలో మరియు రోడ్డు భద్రత నియమాలను మరియు మైనర్ డ్రైవింగ్ ను నిషేదిస్తూ. మరియు అనేక అంశాల పట్ల సంకల్పం ప్రచార రథం ద్వారా ప్రజలకు విశ్రుతంగా అవగాహణ ఏర్పరచడమైనది తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు సిబ్బంది పాల్గొన్నారు.

గోకులం షెడ్లకు నిధులు మంజూరు చేయించాలి

ప్రజాదర్బార్‌లో ఎమ్మెల్యేకు టిడిపి నాయకులు వినతి



విశాలాంధ్ర-వేపాడ : వ్యవసాయ రైతుల పశువులకు గోకులం షెడ్లు నిర్మించుకునేందుకు నిధులు మంజూరు చేయించాలని శృంగవరపుకోట ఎమ్మెల్యే కోళ్ళ లలితకుమారికి వేపాడ మండల టిడిపి నాయకులు గురువారం వినతిపత్రం అందించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు ప్రజల సమస్యల పరిష్కారానికి లక్కవరపుకోటలోని టీడీపీ కార్యాలయంలో ప్రజల సమస్యలపై ఎమ్మెల్యే కోళ్ళ లలిత కుమారి గురువారం ప్రజాదర్బార్ నిర్వహించారు. ఈ ప్రజాదర్బార్ కు హాజరైన వేపాడ మండల టిడిపి నాయకులు రైతుల పశువులకు గోకులం షెడ్లు నిర్మించుకొనుటకు నిధులు మంజూరు చేయించాలని, అలాగే అనారోగ్య బాధితులకు సీఎం రిలీఫ్ ఫండ్ నిధులు మంజూరు చేయించాలని, రెవెన్యూ, హౌసింగ్, పింఛన్లు,రోడ్లు,కాలువలు,వంటి పలు అంశాలపై దరఖాస్తుల అందించారు. ఈ వినతులపై స్పందించిన ఎమ్మెల్యే కోళ్ళ లలిత కుమారి గోకులం షెడ్లు విషయమై జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి నిధులు మంజూరు చేస్తానని హామీఇచ్చారు. అలాగే ప్రజల నుండి వచ్చిన ప్రతి ఒక్క ఫిర్యాదును సంబంధిత అధికారులకు పంపించి, వాటిని త్వరగా పరిష్కరించేలా చర్యలు తీసుకుంటానని తెలియజేశారు. అలాగే ప్రజల సమస్యల పరిష్కారంలో అధికారులు సమన్వయంతో బాధ్యతగా వ్యవహరించాలని అధికారులకు ఎమ్మెల్యే కోళ్ళ లలిత కుమారి సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ఉపాధ్యక్షుడు పోతల వెంకటరమణ, టిడిపి నాయకులు బోజంకి మహేష్, గోకేడ నాగభూషణం, నిరుజోగి అమ్మతల్లి నాయుడు, నిరుజోగి బంగారు నాయుడు, గొర్రుపోటు ప్రసాదు తదితరులు పాల్గొన్నారు.